


## భద్రాద్రి టెంపుల్ ఇన్ఫర్మేషన్ యాప్ ప్రారంభం

2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 15, మార్చి 2025 16 పేజీలు



# మా రామయ్య.. పెండ్లికొడుకాయనే..

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో రామయ్య కల్యాణ పనులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం స్వామి వారి సన్నిధిలో వసంతోత్సవం, డోలోత్సవం కార్యక్రమంలో శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ క్రతువులకు అర్చకస్వాములు గురువారం అంకురార్పణ చేయగా.. శుక్రవారం హోలీ పౌర్ణమిని పురస్కరించుకుని క్రతువులను కన్నులపండుగగా నిర్వహించారు. ఈ క్రమంలో సహస్ర ధారతో ప్రత్యేక స్నపనం నిర్వహించి స్వామి వారిని బేడా మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన ఊయలలో ఆశీనులను చేసి డోలోత్సవం,వసంతోత్సవం నిర్వహించారు.

- భద్రాద్రి దేవస్థానంలో ఆహ్లాదంగా వసంతోత్సవం
- మొదలైన రాములోరి కల్యాణ క్రతువులు
- తలంబ్రాలు కలిపిన భక్తజనులు



ముందుగా ప్రధాన ఆలయం లోని ధృవమూ ర్తులకు, ఆంజనేయ స్వామికి, లక్ష్మీతాయారు అమ్మవారికి వసంతాన్ని శాస్త్రోక్తంగా చల్లి తరువాత భక్తులపై వసంతోత్స వ వేడుకను నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి నవమి కళ్యాణ తలంబ్రాల తయారీకు శుక్రవారం దేవస్థానం శ్రీకారం చుట్టగా ఈ వేడుకకు మిథిలా ప్రాంగణం వేదికైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ భక్త బృందాలు వడ్లను తమ గోటితో వలిచి



2వ పేజీలో...



# ఇరిగేషన్ నిర్వాకంపై.. కమిషన్‌కి ఫిర్యాదు

- రిటైర్డ్ ఐఎఎస్‌ల నేతృత్వంలో రూపకల్పన
- పెదవాగు పునరుద్ధరణ పచ్చి మోసమంటున్న రైతులు
- రూ.కోటిన్నర మరమ్మతు బిల్లులు కైంకర్యం
- ఆంధ్రాని ఒప్పించలేకపోతున్న యంత్రాంగం
- చేతులెత్తేసిన కూటమి సర్కార్
- పోలవరం ముంపు అంటూ సాంకేతిక సాకులు
- రింగ్‌బండ్ డిజైన్ ఓ గారడీ
- వెంగళరాయసాగర్ సంగతేంది
- ఎన్‌సిఎస్‌టి సందర్శనతో ఇంజనీర్ల ఉరుకులు



2024 జులై 23 నాటి ఫైల్ ఫొటో..

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

జాతీయ గిరిజన కమీషన్ వారి పెదవాగు ప్రాజెక్ట్ సందర్శనకు కౌంట్‌డౌన్ మొదలుకావడంతో నీటిపారుదల విభాగం వెన్నులో వణకు మొదలైంది. గడచిన ఏడాది జూలై 18న వరదల్లో డ్యాం ధ్వంసమైన విషయం తెలిసిందే. ప్రకృతి విపత్తుని మానవమాత్రులు అడ్డుకోలేరు. అవి వేరే విషయం. కానీ వేలాది కుటుంబాలకు అన్నంపెట్టే ఈ పాడికుండ నామరూపాల్లేకుండా గంగపాలైపోవడానికి ఇరిగేషన్ వారి పాపాలే మూలకారణాలనేది నిర్వివాదాంశం. అందుకు పక్కా ఆధారాలున్నాయి.



16వ పేజీలో...



# పేరుకే ముగ్గురు మంత్రులు

- జిల్లాకు ఎఫ్‌సెట్ పరీక్ష సెంటర్లు కరువు
- హైద్రాబాద్ వంటి నగరాలకు పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు
- కార్పొరేట్ స్థాయి విద్యామాటున వ్యాపారం

2వ పేజీలో...

**ఖమ్మం ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో సగం శాఖలు అతి ముఖ్యమైన కీలక మంత్రులు ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్నప్పటికి ఈ జిల్లాకు చెందిన విద్యార్ధులు ఎఫ్‌సెట్ పరీక్ష రాసేందుకు మాత్రం హైద్రాబాద్‌తో పాటు,ఇతర సూదూర జిల్లాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన విద్యార్ధులు ఎఫ్‌సెట్ ద్వారా ఇంజనీరింగ్, ఇతర పై విద్యను అభ్యసించేందుకు ఎఫ్‌సెట్ ద్వారా పరీక్షలు వ్రాసి వారి భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ పరీక్ష వ్రాసేందుకు ఖమ్మం జిల్లాలో సరైన సెంటర్‌లు ఏర్పాటు చేసి పరీక్ష వ్రాసే విద్యార్ధులకు వసతులు కల్పించాల్సి ఉంటుంది. కంప్యూటర్ ద్వారా వ్రాసే పరీక్షకు హాజరయ్యే విద్యార్ధులకు అందుకు అవసరమైన సెంటర్లు ఎంపిక చేసి వారిని స్థానికంగానే పరీక్షలు

# మా రామయ్య పెండ్లికొడుకాయనే !

(మొదటి పేజీ తరువాయి..)



ఆ వడ్లను తమ శిరస్సుపై ధరించి పాదయాత్రగా వచ్చి భద్రాచలం చేరుకున్నారు. వీరు ముందుగా భద్రగిరి ప్రదక్షణ చేసి మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదికకు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రతువులో భాగంగా ఉత్తర ద్వారం వద్ద పసుపుకొమ్ములు దంచే కార్యక్రమం నిర్వహించారు. వైదిక బృందం సతీమణులు పసుపు కొమ్ములు దంచి పసుపును తయారు చేశారు. అనంతరం అత్తర్, గులాల్, బుక్క, పసుపు, కుంకుమ, పన్నీర్ వంటి సుగంధ ద్రవ్యాలతో తలంబ్రాలను మహిళలు సిద్ధం చేసారు. కళ్యాణాలలో వాడే తలంబ్రాలు పసుపు రంగులో ఉండటం సహజం కానీ ఒక్క భద్రాద్రి క్షేత్రంలో ఈ సీతారాముల కల్యాణానికి మాత్రమే తలంబ్రాలు గులాబీ రంగులో ఉండటం ఇక్కడి ప్రత్యేకత. తానీషా కాలం నుండి ఈ సాంప్రదాయం కొనసాగుతుంది. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య ఈ కార్యక్రమం కొనసాగింది. దోలోత్సవం, వసంతోత్సవలతో రామయ్యను పెళ్ళికొడుకును చేసినట్లుగా భక్తులు భావిస్తారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులను అందరిని స్వామివారి తలంబ్రాలు కలపడానికి అనుమతించడంతో ఒక్కసారిగా భక్తులతో మిథిలా స్టేడియం ప్రాంగణం అంతా భక్త జనంతో నిండిపోయింది. అయితే మొత్తం 300ల క్వింటాల తలంబ్రాలు సిద్ధం చేయాల్సి ఉండగా.. మొదటి రోజు 25 క్వింటాల తలంబ్రాలను సిద్ధం చేశారు. సాయంత్రం శ్రీస్వామి వారికి తిరువీధి సేవను వైభవోపేతంగా నిర్వహించారు.

# పేరుకే ముగ్గురు మంత్రులు

(మొదటి పేజీ తరువాయి..)

వ్రాసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి కంప్యూటర్లు కల్గిన కళాశాలలు, తక్కువగా ఉండటంతో హైద్రాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు వ్రాయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఖమ్మం పేరుకే హైద్రాబాద్ తర్వాత ఎడ్యుకేషన్ హబ్‌గా కార్పొరేట్ స్థాయి విద్యావ్యవస్థగా ప్రచారం చేసుకుంటున్నాయి కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు కానీ ఖమ్మం జిల్లాలో ఉన్న 18వేల మందిలో సగం మంది కూడా ఎఫ్‌సెట్ పరీక్షకు హాజరుకారు. కేవలం 10వేల మందికి కూడా పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు ఉండటం విద్యార్ధులకు వారి తల్లిదండ్రులకు శాపంగా మారింది. ఇప్పటికే కార్పొరేట్ స్థాయి అనే చెప్పుకొనే ఇంటర్మీడియట్ ప్రైవేట్ కళాశాలలకు లక్షలాది రూపాయలు ఫీజుల రూపేణా చెల్లించి అదనంగా డ్రెస్‌లు, షూలు, బెల్టులు, పుస్తకాలు, హాస్టల్ వసతి భోజనాలు, బస్ చార్జీలు ఇలా రకరకాలుగా డబ్బులు అక్రమ వసూళ్ళ చేసి విద్యార్థుల తల్లిదండ్రుల కష్టార్జితాన్ని వడ్డీతో సహా వసూలు చేసి ఆర్ధికంగా కోల్పోలేకుండా చేసిన కూడా తిరిగి ఎఫ్‌సెట్ వంటి పరీక్షలకు కనీసం సెంటర్లు కూడా ఏర్పాటు చేసుకులేని దుస్థితిలో ఖమ్మం జిల్లా విద్యావ్యవస్థ ఉండటం దౌర్భాగ్య పరిస్థితికి నాందిగా మారింది.

**- కేటాయించిన సెంటర్లలో మూడురోజులకే భర్తీ-**

ఖమ్మం జిల్లాలో ప్రధాన పట్టణాల్లో ఏర్పాటు చేసిన కొన్ని సెంటర్లు, ఆన్‌లైన్‌లో అప్లయి చేసిన కొంత మంది విద్యార్దులకు మాత్రమే ఆప్షన్ క్రింద భర్తీ అయ్యి పోయాయి. నోటిఫికేషన్ విడుదలైన మూడు రోజుల వ్యవదిలోనే ఖమ్మంలో కేటాయించిన పరీక్ష సెంటర్లు పూర్తయ్యాయి. అరకొరగా నాలుగైదు సెంటర్లు ఎంపిక చేసిన ప్రభుత్వం కేవలం 2వేల మంది కూడా పరీక్ష సెంటర్లు సరిపోవడం లేదు. మిగిలిన 8వేల మంది హైద్రాబాద్, వరంగల్ ఇతర సుదూర ప్రాంతాల జిల్లాలకు వెళ్లి అనేక ఆర్థిక ఇబ్బందులు మానసిక ఒత్తిడికి గురై పరీక్ష వ్రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**- కార్పొరేట్ పేరుతో దోపిడి -**

ఖమ్మంలో కొంత మంది విద్యను వ్యాపారంగా మలుచుకొని తమ కళాశాల కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన ఉందని పేపర్లలో పెద్ద ఎత్తున అబద్ధపు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వేలాది సీట్లు కలిగి ఉన్న కళాశాలలు అంటూ నూటికి నూరు శాతం ఫలితాలు అంటూ ప్లేస్‌మెంట్, తమ కార్పొరేట్ సంస్థలతో ఉద్యోగాలు కల్పన అంటూ ప్రచారాలు చేస్తూ మేనేజ్‌మెంట్ పాఠాల పేరుతో సొమ్ము చేసుకుంటున్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో కనీసం పనిచేసే కంప్యూటర్లు, వందకు మించి లేకపోవడం గమనార్హం. విద్యార్థులకు విడతల వారిగా కంప్యూటర్‌పై శిక్షణ ఇస్తూ కాలాన్ని వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించే ఎఫ్‌సెట్ వంటి ఇతర ఆన్‌లైన్ పరీక్షలకు కనీసం ఆయా సెంటర్లలో పనిచేసే కంప్యూటర్లు ల్యాబ్ వంటి ఇతర సౌకర్యాలు లేకపోవడం వారి అక్రమ వసూళ్లకు ఫీజుల దోపిడికి పరాకాష్టగా కనిపిస్తున్నాయి. నిత్యం పేపర్లలో వారి కళాశాల పేరు ప్రచారం చేసుకోవడానికి తప్ప ప్రభుత్వ నియమ నిబంధనలకు పనిచేయకుండా కొందరు అధికారులకు మామూళ్ల ఆశ చూపి విద్యాశాఖ అధికార్లను కొందరు పర్యవేక్షణకు వచ్చే అధికార్లకు మామూళ్లు ముట్టచెప్పి ఫీజుల పేరుతో కోట్లాది రూపాయలు దొబ్బి అడ్డగోలుగా జేబులు నింపుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకునే నాధుడే కనిపించడం లేదు. జిల్లాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అతి కీలకమైన శాఖలో పనిచేస్తున్న రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంటి మంత్రులు రాష్ట్ర క్యాబినేట్‌లో సగబలం కలిగి ఉండి కూడా విద్యార్థుల కష్టాలను పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లతో పదవులు అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులు కనీసం ఎఫ్‌సెట్ పరీక్ష వ్రాసేందుకు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయలేకపోవడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ జిల్లాకు ఆ జిల్లాలో పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేయలేని దిగజారుడు పాలనకు పరాకాష్టగా మారాయని కళాశాలలు నిర్మించలేకపోయిన కనీసం ప్రైవేట్ కళాశాలలో వసతులు ఉండే విధంగా కఠిన చర్యలు చేపట్టి విద్యార్థుల కష్టాలు వారి తల్లిదండ్రుల ఇబ్బందులను ఒక పరీక్ష రోజు తీర్చలేని దుస్థితి పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేయలేని దయనీయ స్థితి ఈ టెక్నాలజీ రోజుల్లో ముందు చూపు లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం మెల్కొని ఏ జిల్లాకు ఆ జిల్లాగా పరీక్ష సెంటర్లు వ్రాసుకునే వెసులుబాటు కల్పించాలని లేని పక్షంలో లక్షలాది మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ ప్రభుత్వానికి దూరమయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

# మెగాస్టార్ చిరంజీవికి ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు

ఖమ్మం మార్చి 14, ప్రభాతవార్త



మెగాస్టార్ చిరంజీవికి యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతిష్ఠాత్మక "లైఫ్ టైం అచీవ్ మెంట్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ సర్వీస్"పురస్కారాన్ని ప్రకటించడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తంచేశారు. సినిమా, ప్రజా, సంఘ సేవా రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా చిరంజీవిని ఈ జీవితకాల సాఫల్య పురస్కారానికి ఎంపిక చేశామని అధికార లేబర్ పార్టీకి చెందిన ఎంపీలు నవేందుమిశ్రా,సోజన్ జోసఫ్,బాబ్ బ్లాక్ మెన్ ప్రకటించడం జరిగిందన్నారు.సినిమా హీరోగా లక్షలాది మంది ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొని మెగాస్టార్ గా కీర్తించబడుతున్న చిరంజీవి బ్లడ్,ఐ బ్యాంకులు నెలకొల్పి విశేష సేవలందిస్తున్నారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.పద్మవిభూషణ్ పురస్కారంతో భారత ప్రభుత్వం గౌరవించిందని, హీరోగా,డ్యాన్సర్ గా ఆయన ప్రతిభాపాటవాలను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించి ప్రశంసించిందని, అక్కినేని నాగేశ్వరరావు నేషనల్ అవార్డ్ అందుకున్నారని మెగాస్టార్ చిరంజీవిని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.ఈనెల 19వతేదీన లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకోనున్న చిరంజీవికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి ఇటువంటి పురస్కారాలు మరెన్నో అందుకుంటూ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.



# భద్రాద్రి టెంపుల్ ఇన్ఫర్మేషన్ యాప్ ప్రారంభం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ప్రారంభం కానున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామ నవమి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఏప్రిల్ 06 శ్రీరామ నవమి,07వ తేదీ శ్రీస్వామి వారి మహాపట్టాభిషేకం మహోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తున్న తరుణంలో వారి సౌకర్యార్థమై భద్రాద్రి టెంపుల్ ఇన్ఫర్మేషన్ యాప్‌ను ప్రారంభించడం జరిగిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి అన్నారు. శుక్రవారం చిత్రకూటమండపంలో యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. ఈ యాప్‌లో ఏఏ ప్రదేశాలు ఎక్కడ ఉన్నాయో తెలిసేలా రూట్ మ్యాప్ ఉంటుందని, అదేవిధంగా రామయ్య సేవలు, వాటి అంశాలు, జరుగు సమయాలు నిక్షిప్తంగా పొందుపరవడం జరిగిందని అన్నారు. అనేకమంది భక్తులు భద్రాచలం రాగానే శ్రీస్వామి వారి దర్శనానంతరం వెను తిరుగుతున్నారని, అలా కాకుండా భద్రాచలం సమీపంలో ఏఏ దివ్యక్షేత్రాలు ఉన్నాయి ..? వాటి చరిత్ర ఉంటి ..? అనే అంశాలను కూడా పొందుపరచడం జరిగిందని అన్నారు. భద్రాద్రి రామయ్యకు దేశ, విదేశాలలో సైతం భక్తులు ఉన్నారని, వారు లక్షల కొద్ది విరాళాలు సమర్పించి వారి రామభక్తిని చాటుకుంటున్నారని, అటువంటి ఏదో ఒకటి చేయాలనే సదుద్దేశ్యంతో ఈ కార్యానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కావున ఈ సదుపాయాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, ఈఈ వేశ్వ రవీంద్రరాజు, స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి, ఉప ప్రధానార్చకులు కోటి రామస్వరూప్‌ఆచార్యులు, రామాయణ పారాయణదారులు ఎస్‌టీజీ కృష్ణమాచార్యులు ఉన్నారు.



**-జానకి సదనం రూమ్ నిమిత్తం రూ.6లక్షల విరాళం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మింపతలపెట్టిన జానకి సదనంలోని రూమ్ నిర్మాణం నిమిత్తం నిజామాబాద్‌కు చెందిన ఎన్.కృష్ణమాచార్యులు, అచల దంపతులు, డీ.శాంతపార్వతీదేవి, ఎన్.విజయలక్ష్మీదేవీలు కలిసి రూ.6లక్షల విరాళం సమర్పించారు.

# యాపిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలి: హోలియా మార్కెట్ చైర్మన్

హోలియా, ప్రభాతవార్త, మార్చి 14:

యాపిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలని హోలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో యాపిల్ సాగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు కొత్తగా ఆలోచించాలని, ప్రత్యామ్నాయ పంటలు, ఆదాయం చేకూర్చే పంటల సాగుపై అన్నదాతలు దృష్టి సారించాలన్నారు. వరి, మొక్కజొన్న, పత్తిపంటలతో శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువ వస్తుండడంతో లాభాలు పొందే ఇతర పంటల వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. సాగు చేస్తున్న కశ్మీర్ యాపిల్ బేర్ సాగు రైతులు ఆకర్షించాలని, సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ లాభాలను ఆర్జించాలన్నారు. కొత్తగా సాగు చేసే పంటలను అధికా రులు, ఇతర జిల్లాలకు చెందిన రైతులతో కలిసి సాగు వివరాలు తెలుసు కోవాలన్నారు. మొదట్లో కాస్త ఇబ్బంది ఎదురైనా ప్రస్తుతం లాభాలు రావడంతో సంతృప్తిగా ఉంటుందన్నారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైకాని లక్ష్మయ్య యాదవ్ ఉన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం ఆపండి

-భూపోరాట కమిటి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం

*నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త*

పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు జాతీయ రహదారి పక్కన సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపి వేయాలని నర్సంపేట భూ పోరాట కమిటి నాయకులు మంద ప్రకాష్‌బాబు, వేల్పుగొడ రాజు, గణిపాక సంజీవ, ఈదుల స్వామి, మాదాసి కృష్ణ, బొచ్చు భాస్కల్‌లు స్థానిక తహసీల్దార్ రాజేష్‌కు గురువారం వినతిపత్రం అందంచారు. ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సర్వే నెంబర్ 261లో గతంలో కొంతమంది అక్రమ నిర్మాణాలు ప్రయత్నం చేపట్టక 2010 నుంచి 2016 వరకు రాంనగర్ కాలనికి చెందిన దళితులు 4.06 విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు గుడిసెలు వేశామన్నారు. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికి స్థలాలు ఇస్తామని నాడు అధికారులు హామి ఇచ్చారన్నారు. ఇట్టి భూ పోరాటంలో దళితులపై కేసులు పెట్టగా జైలు జీవితం కూడా అనుభవించామన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని నాటి కలెక్టర్‌ను కొరగా 2011లో స్పోషల్ డిప్యూటి కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే చేసి ప్రభుత్వ భూమిగా గుర్తించి హద్దులు పాతారు. కొంత కాలం తర్వాత ఇట్టి సర్వే భూములను కొంత మంది ఆక్రమణ దారులు తొలగించి



ఆక్రమించారన్నారు. దీనిపై అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేశామన్నారు. గత రెండు రోజుల నుంచి బానోతు లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి వ్యాపార సముదాయాన్ని నిర్మాణం చేస్తున్నారు. ఈ సర్వే నెంబర్‌లో 30 ఏళ్ల క్రితం డిపిసిఎల్ కంపెనికి చెందిన పెట్రోల్ కంపెని కోసం 11గుంటల స్థలాన్ని రెవిన్యూ అధికారులు ఈజులుకు ఇవ్వడం జరిగిందన్నారు. పెట్రోల్ పంప్ మూత పడటంతో ఇట్టి భూమి కలిగానే ఉంటుంది. ఈ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరారు.

## 24 గంటల్లో నిందితున్ని పట్టుకున్న చెన్నారావుపేట పోలీసులు

-సిబ్బందిని అభినందించిన ఏసిపి

**చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త** చాకచక్యంతో చెన్నారావుపేట పోలీసులు నిందితున్ని 24గంటల్లోలోపు పట్టుకొని ఆదర్శనంగా నిలిచిన సంఘటన చెన్నారావుపేట మండలంలో శుక్రవారం నెలకొంది. మండలంలోని టేకులకుంట తండ గ్రామ శివారు ఇండ్యి తండలో బుధవారం రాత్రి బోడ బుజ్జి అనే మహిళ హన్మకొండలోని తన కూతురి ఇంటికి వెళ్లిందన్నారు. ఇదే సమయంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరపడ్డారన్నారు. ఇంట్లో ఉన్న 20తులాల వెండి, అరతులం బంగారపు కమ్మలు, నగదు రూపాయలు 70వేలు ఎత్తుకెళ్లారన్నారు. దీంతో బాధితురాలు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. దీంతో కేసు నమోదు చేసిన ఎస్సై రాజేష్ రెడ్డి సిబ్బందితో విచారణ వేగవంతం చేశారు. ఈ క్రమంలో దొంగతనానికి పాల్పడిన నిందితున్ని సిబ్బంది పట్టుకొని



పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కాగా దొంగను చాకచక్యంగా పట్టుకొని సమర్థవంతంగా పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్‌ను నెక్కొండ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ శాలువ కప్పి అభినందించారు. ఇలానే పోలీసులు పనిచేస్తే నేరాలను నియంత్రించి పోలీస్ శాఖకు ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందన్నారు.

## విజ్‌డమ్ హైస్కూల్‌లో వినియోగదారుల చైతన్య సదస్సు

*నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త*

వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో విజ్‌డమ్ హైస్కూల్‌లో చైతన్య సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ అధ్యక్షత వహించగా హన్మకొండ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్‌సింగ్ మాట్లాడుతూ వినియోగదారులకు తమకు కావలసిన వస్తువులను కొనే స్వేచ్ఛ ఉందని దానితోపాటు నాణ్యతను కూడా పొందవచ్చుని, ప్రతి వినియోగదారుడు 2019మార్చి 15 నుండి రక్షణ చట్టం ప్రకారం తమకు చెందిన హక్కులైన భద్రత హక్కు, సమాచారం హక్కు ఎంపిక చేసుకునే హక్కు, విన్నవించుకునే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు, వినియోగదారు విద్యను పొందే హక్కులను కలిగి ఉంటాడని వారు పేర్కొన్నారు. వినియోగదారుల మండలి వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో వినిమయం చేయబడే వస్తువు లేదా సేవలను పొందే వ్యక్తిని వినియోగదారుడంటారనిఇలాంటి వినియోగ దారులడు తాము కొంటున్న ప్రతి వస్తువును నిశితంగా పరిశీలించి వాటి



నాణ్యతను పొందవచ్చుని, భారత వినియోగదారుల చట్టంలోని అంశా లను హక్కులను తెలసుకొని జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, వినియోగదారుల మండల హన్మకొండ జిల్లా అధ్యక్షులు ప్రొషెసర్ రతన్ సింగ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వచ్ఛంధ సేవా సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, రవీందర్‌లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ స్పర్స్ యోజన పోస్టల్ స్కాలర్షిప్‌నకు విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

*నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త*

జాతీయ పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో దీన్ దయాల్ స్పర్స్ యోజన స్కాలర్షిప్‌నకు విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు స్పందన, మామిడాల యశ్వంత్, 7వ తరగతికి చెందిన ఆసద్, షహజాద్, కొప్పు యశ్వంత్, సుశాంత్, రాజు, భవ్యశ్రీ, రిషితలు జిల్లా స్థాయిలో వివిధ అంశాల్లో ఉత్తమ ప్రాజెక్టులను సమర్పించినందుకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి నెలకు 500 రూపాయాల చొప్పున సంవత్సరానికి 6000 రూపాయలు స్కాలర్షిప్ కింద అందించినట్లు నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ రావు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు చెందిన విద్యార్థుల ప్రతిభను కనబరిచి స్కాలర్షిప్లకు ఎంపిక కావడం అభినందనీయమని, పోస్టల్ శాఖ



వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అపూర్వ ప్రతిభను చూపి స్కాలర్షిప్లకు ఎంపిక విద్యార్థులను సుచేందర్ రావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ పోస్టల్ ఉద్యోగి అశోక్, గైడ్ టీచర్స్ రవీందర్‌లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీ

**- ఒకరు మృతి- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

అశ్వారావుపేట రూరల్, మార్చి 14 ప్రభాతవార్త:



ఎదురెదురుగా ద్వి చక్రవాహనాలు ఢీ కొన్న సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మరణించగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామ శివారు ఆంజనేయ స్వామి గుడి వద్ద పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గంగన్నపాలెం గ్రామానికి చెందిన కోర్స సత్తిబాబు, మాధష్ శ్రీను ద్విచక్రవానంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనంలు పరస్పరం అదుపుతప్పి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో కోర్స సత్తిబాబుకు తలపగిలి అక్కడికక్కడే మరణించగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108 సహాయంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ఎస్ఐ యయాతి రాజు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు..

**- ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు...**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 14 - ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం సాయంత్రం ఓ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు అయినాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. హవాలి కాలనీ గ్రామానికి చెందిన ఉపేందర్. వీరన్న ఇద్దరు ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వైపుకు వెళుతున్నారు. ఈ క్రమంలోనే పాల్వంచ నుండి కొత్తగూడెం వైపుకి వేగంగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు కింద పడ్డారు. ఇద్దరికీ తీవ్ర గాయాలు అయినాయి. ఒకరి తలకి తీవ్ర గాయాలై కాళ్లు విరిగిపోగా.. మరొక వ్యక్తికి కాళ్లు విరిగిపోయాయి. వీరిని హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈరోజు హోలీ కావడంతో కార్లో వస్తున్న ఓ ఇద్దరు వ్యక్తులు మద్య మత్తులో ఉన్నట్టుగా స్థానికులు చెబుతున్నారు వారిద్దరికీ డ్రైవింగ్ లైసెన్స్ లేదని తెల్సింది. ఈ సంఘటనపై ఇంకా కేసు నమోదు కాలేదు.





# భద్రాద్రిలో డయల్ యువర్ డిఎం కు విశేష స్పందన

**-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిఎం తిరుపతి హామీ**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం డిపో పరిధిలోని ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని భద్రాచలం ఆర్టిసి డిపో మేనేజర్ తిరుపతి తెలిపారు. డిపో మేనేజర్ తిరుపతి శుక్రవారం నాడు డయల్ యువర్ డి ఎం పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రయాణికులు ఫోన్ ద్వారా పలు సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకొని వచ్చారు. సానుకూలంగా స్పందించిన డీఎం తిరుపతికు ధన్యవాదాలు తెలిపారు.

**వల్లం చందు/ బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ బస్సు స్టాండ్ నందు టైం టేబుల్, టాయిలెట్స్ మరియు డ్రింకింగ్ వాటర్ సదుపాయం కల్పించాలని కోరారు.

**డీఎం తిరుపతి :** టైం టేబుల్ ఏర్పాటు చేపిస్తామని తెలిపారు.



**బేబీ, శ్రీనివాస్ రావు, చైతన్య,కనకయ్యలు /భద్రాచలం :** ఉదయం 6.00 గంటలకు బయలు దేరే కరీంనగర్ బస్సు ను 6.15 గంటలకు మార్చాలని, డౌన్‌లో చేగరిశల వద్ద స్టేజి కావాలని కోరారు.

**డీఎం తిరుపతి :** పరిశీలించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**కృష్ణ /భద్రాచలం :** చర్ల రూట్ లో కుదునూరు స్టేజి వద్ద బస్సు లు ఆపడం లేదని, లాస్ట్ బస్సు భద్రాచలం నుండి రాత్రి 7.30 గంటలకు కాకుండా 8.15 లేదా 8.30 గంటలకు బయలు దేరాలని కోరారు.

**డీఎం తిరుపతి :** కుదునూరు స్టేజి లో తప్పకుండా ఆపేలా చర్యలు తీసుకుంటామని, అలాగే చివరి అవుట్ బస్సు టైమ్ మార్చడం పై ఆలోచిస్తామని తెలిపారు

**ఆంజనేయులు/కలివేరు :** కలివేరు గ్రామంలో శివాలయం వద్ద బస్సు లని ఆపాలని కోరారు.

**డీఎం తిరుపతి :** వెంటనే బస్సు ను ఆపేలాగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**సునీల్/భద్రాచలం :** భీమవరం బస్సు కావాలని కోరారు.

**డీఎం తిరుపతి :** కొత్త బస్సు లు రాగానే తప్పకుండా పెడతామని తెలిపారు.

**సాయిబాబా/భద్రాచలం :** కూకట్‌పల్లి వరకు బస్సు లు కావాలని కోరారు.

**డీఎం తిరుపతి :** ప్రస్తుతం 5 బస్సు లు కూకట్‌పల్లి వరకు వెళుతున్నాయని, ఇంకా ఎక్కువ బస్సు లు అవసరమైనచో పరిశీలిస్తామని తెలిపారు.

# బడ్జెట్ లో వద్దిపేట చెక్ డ్యామ్ కి నిధులు కేటాయించాలి

**-అగ్నిమాపక కేంద్రం ,డిగ్రీకళాశాల ఏర్పాటుపై బడ్జెట్ సమావేశాలలో ప్రకటనచేయాలి**

**-సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



*చర్ల, ప్రభాతవార్త :*

మార్చి19న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ లో వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అలాగే తాలిపేరు ప్రాజెక్టు అదనపు గేట్లు నిర్మాం,ప్రాజెక్టు ఆధునీకరణకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సిపియం మండలకవిటి సమావేశం కారం నరేష్ అద్యక్షతన బియస్ రామయ్య భవన్ లో జరిగింది.సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గం వ్యవసాయ అభివృద్ధికి వరప్రదాయని తాలిపేరు ప్రాజెక్టు అని అన్నారు.15 సంవత్సరాలు గా తాలిపేరు ప్రాజెక్టు అదనపు గేట్లు నిర్మాణపనులు అసంపూర్తిగా వున్నాయని ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు పూడిక తీయటం కుడి ఎడమ కాలువలు చివరివకు పూడిక తీసి రైతులకు నీరు అందిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈబడ్జెట్ సమావేశాలలోనే చర్ల మండలకేంద్రంగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .తరుచువేసవికాలంలో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి.లక్షల రూపాయల ప్రజల ఆస్థులు అగ్నికి ఆహుతి అవుతున్నాయని అన్నారు.ప్రజల ఆస్థులకు రక్షణ కల్పిచేందుకు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకులబడ్జెట్ సమావేశంలో ప్రకటన చేయాలని సిపియం జిల్లాలకార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వచ్చేవిధ్యాసంవత్సరంనుండి చర్లలో ప్రభుత్వడిగ్రీకళాశాల ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.చర్లమండకేంద్రాన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు నిలయంగా మార్చి ఎడ్యూకేషన్ హబ్ గా తీర్చిదిద్దాలను సిపియం డిమాండ్ చేసింది.ఈసమావేశంలో సిపియం పార్టీచేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సత్యానారయణ పురంగ్రామంనుండి జజ్జరి నాగమణి,సావిత్రి,సమ్మక్క,చర్ల నాయకుల కాలనీకి చెందిన కండెల పోశాలు సిపియం పార్టీలో చేరారు .వీరికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చావెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.బ్రహ్మాచారి,మండలకార్యదర్శి,మచ్చారామారావు పార్టీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీమండలకమిటిసభ్యులు పొడుపుగంటి సమ్మక్క,బందెలచంటి,పామరుబాలాజి,దొడ్డిహరిన ాగవర్మ,తాటినాగమణి,శ్యామలచంద్రం,వరలక్ష్మి,త దితరులు పాల్గొన్నారు.

# వేదోక్తంగా అష్టలక్ష్మి యాగ అగ్ని ప్రతిష్ఠా కార్యక్రమం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్య క్షేత్రం భద్రాచలం సమీప ఆంధ్ర రాష్ట్రం అల్లూరి జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో నేషనల్ హైవే 30 పక్కన ఈ నెల 23 వరకూ జరుగనున్న శ్రీ అష్టలక్ష్మి యాగం లో భాగంగా శుక్రవారం(ఉత్తర ఫల్గుణి నక్షత్రం రోజు)అగ్ని ప్రతిష్టా కార్యక్రమం వేదోక్తంగా జరిగింది.శ్రీ అష్ట లక్ష్మి పీఠాధిపతి పీతాంబరం రఘునాధా చార్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో యజ్ఞాచార్య రఘు పుంగవా చార్యులు, పొడిచేటి రామ చంద్రాచార్యులు, గొట్టుపుల్ల సీతారామా చార్యుల తో పాటు వివిధ పుణ్య క్షేత్రాల నుంచి తరలివచ్చిన రుత్వికులచే అగ్ని ప్రతిష్టా కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా తొలుత విష్వక్సేనారాధన,




పుణ్యాహవాచనం జరిగాయి.అనంతరం అరణి(చెక్క)తీసుకొని వేద మంత్రాల నడుమ అగ్ని మధనం చేశారు.ప్రజ్వరిల్లిన అగ్ని దేవుని ఆయా గుండాల లో ప్రతిష్టించారు.అలాగే అమ్మవారి మూల మంత్రం హవనం,భక్తులచే కృష్ణాష్టకం పఠనం జరిపించారు.అదేవిధంగా తిరుప్పావై(30 పాసురాల) సేవాకాలం,విన్నపాలు నిర్వహించారు.అలాగే స్వామి ప్రవచనంలో భాగంగా అగ్ని ప్రతిష్ట వైభవాన్ని(అగ్ని దేవుని పూజ వల్ల లభించే రెండు ఐశ్వర్యాలను)చక్కగా వివరించారు.చివరిగా పూర్ణాహుతి,తీర్థ గోష్ఠి తో ఉదయం వేళ కార్యక్రమాలు ముగిశాయి.సాయంకాల యాగశాల ఆరాధనల్లో భాగంగా సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో యాగం నిర్వాహకులు కొండిశెట్టి నాగేశ్వరావు,గాదె మాధవరెడ్డి, భాస్కరరావు,రామ్ రెడ్డి, కంభంపాటి సురేష్, యశోద నగేష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాములోరికి గోటితో వలసిన తలంబ్రాలు

*సారపాక ,మార్చి 15 ,ప్రభాతవార్త:*

సారపాక పరిధిలోని గాంధీ నగర్ లోని శ్రీకృష్ణ మందిరం సేవా సమితి బృందం గోటితో వలసిన తలంబ్రాలు పాదయాత్రగా వెళ్లి శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో సమర్పించారు. ఆలయ సభ్యులు గల్లా నాగభూషయ్య ఆధ్వర్యంలో మహిళ పాదయాత్రగా వెళ్లి రాములోరిని



దర్శించుకున్నారు. శ్రీకృష్ణ మందిరంలో గత కొన్ని రోజులుగా గోటితో తలంబ్రాలు స్థానిక సేవా సమితి మహిళ భక్త బృందం అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచారు వచ్చే నెలలో జరగనున్న శ్రీరామ నవమి రాములోరి కళ్యాణానికి తలంబ్రాలు అందించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-అధిక సంఖ్యలో హాజరైన భక్తులు**

*చర్ల, మార్చి 14, (ప్రభాతవార్త ):*



పురాతన కాలంలో దేవానగరం గుహలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవపేతంగా జరిగింది.మద్యాహ్నాం 12 గంటల సమయంలో జరిగిన కల్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. తెల్లవారి ఝామునుండే భక్తులు ఆలయానికి పొటెత్తడంతో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లును సమకుర్చారు.ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు వేసి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసారు.ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచిత భోజన అందించారు.అధిక సంఖ్యలో స్వామి వారి అన్నదానాన్ని స్వీకరించారు.సాయంత్రం 6 గంటల నుండి పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవానగరం ఆలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## మృతిచెందిన అర్చకుడి కుటుంబానికి రూ.82వేల ఆర్ధిక సహాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం దాసాంజనేయ స్వామి ఆలయ అర్చకులు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన దశదిన కార్యక్రమం నాడు తెలంగాణ ధూపదీప నైవేద్య అర్చకులు అందరూ కలిసి రూ.82వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఏ అర్చకులకి ఎలాంటి సమస్య ఎదురైనా అర్చక సంఘం అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు అంజనీ కుమార్ శర్మ, నూతన అధ్యక్షులు పురాణం కిరణ్ కుమార్ శర్మ, గౌరవాధ్యక్షులు పెనుమర్తి సత్యనారాయణమూర్తి, సంతోష్ కుమార్ , ప్రసాద శాస్త్రి, సాదు చందు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చిరుకానుక

*బూర్గంపహాడ్, మార్చి 15. ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల లో మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన నాగూర్ ఘని ( హోటల్ హనీఫ్ ) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల ప్రతిభను గుర్తించి రంజాన్ పండుగ సందర్భంగా కార్మికులకు చిరు కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని ఉదయం 6 గంటలకే విధులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీ ని శుభ్రపరచుటలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంతకీలకమని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ , కటోర భక్తిశ్రద్ధలతో దీక్ష చేస్తూ రోజుకు 14 గంటల ఉపవాసం ఉంటూ దాదాపు 30 రోజులు పండుగను జరుపుకునే ముస్లింలకు అల్లా మంచి ఆయురారోగ్యాలను ఇవ్వాలని కోరారు. రంజాన్ పవిత్రతను తెలిపారు. మనసును, శరీరాన్ని అదుపు చేస్తూ దీక్ష చేస్తున్న ముస్లింలకు మంచి జరగాలని అన్నారు.

# రంగుల కేళీ.. హోలీ...

**- జిల్లా కేంద్రంలో ఘనంగా హోలీ వేడుకలు**

**- ఆడిపాడి సందడి చేసిన యువత**

కొత్తగూడెం, మార్చి 14 - ప్రభాతవార్త:



రంగురంగుల కేళీ... రంగోలి... రంగురంగుల హోలీ.. వేడుకలను జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యువత, చిన్నా పెద్దా, మహిళలు, జిల్లా ప్రజలు అందరూ



హోలీ వేడుకలను జరుపుకున్నారు. అందరూ ఒక చోట చేరి హోలీని ఆడిపాడి సంబురంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే అందరూ ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకల్లో ఆడిపాడి సందడి చేశారు.

# తీరనున్న డయాలసిస్ రోగుల ఆర్థిక కష్టాలు

**- నియోజకవర్గంలో మరో 10 బెడ్లు అందుబాటులోకి**

**- 200 మంది రోగులకు డయాలసిస్ సేవలు**

**- 16న కొత్తగూడెం,చ పాల్వంచ కేంద్రాల్లో డయాలసిస్ మిషన్లు**

**- ప్రారంభించనున్న ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, మార్చి 14 - ప్రభాతవార్త:

పేదవర్గాల ప్రభుత్వ వైద్య శాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషి ఫలిస్తోంది. నియోజకవర్గంలో డయాలసిస్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం ఆస్పత్రిరో డయాలసిస్ మిషనలు పెంచి సేవలను విస్తరించడంతో అదే విధంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని సాధించడంలో కూనంనేని సఫలీకృతులయ్యారు. అసెంబ్లీ ఎన్నికలవరకు నియోజకవర్గంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం ఐదు యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా ఎమ్మెల్యేగా కూనంనేని గెలిచిన అనంతరం డయాలసిస్ రోగుల ఇబ్బందులను గుర్తించి మిషన్ల సంఖ్యను పెంచేందుకు కృషిచేశారు. పలుమార్లు రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులను, వైద్యశాఖ ఉన్నతాదాధికారులను సంప్రదించి నియోజకవర్గానికి ఏడాదికాలంలో అదనంగా 15 యంత్రాలను మంజూరుచేయించగలిగారు.





ప్రస్తుతం పాల్వంచలో ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. మర్చి 16న కూనంనేని చేతులమీదుగా నూతనంగా మంజూరైన మిషన్లు ప్రారంభింపచేయనున్నారు. నియోజకవర్గంలో 20 మిషన్లు డయాలసిస్ రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుండగా ప్రతి రోజు రెండొందల మందికి డయాలసిస్ సేవలు అందనున్నాయి. కొత్తగూడెం ఆస్పత్రిలో 15 మిషిన్లకు పెంచేందుకు కృషి జరుగుతోంది, ఎందుకు సంబందించిన సర్వే కూడా పూర్తి కాగా నెలరోజుల వ్యవధిలో మరి ఐదు మిషిన్లు మంజూరు కానున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా ఏ నియోజకవర్గంలోనూ ఇరవై మిషన్లు అందుబాటులో లేని పరిస్థితి ఉండాగా కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని కృషితో పేద రోగులకు 20 మిషన్లు డయాలసిస్ సేవలు అందనున్నాయి. ప్రభుత్వ వైద్య శాలల్లో డయాలసిస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒక్క సిట్టింగుకు సుమారు రూ.3 వేల నుంచి రూ.6వేలు వెచ్చించి పెదలు ప్రాణాలు నిలుపుకునే పరిస్థితులు అధిగమించినట్లైంది. డయాలసిస్ యంత్రాల మంజూరు కోసం, ప్రభుత్వ వైద్యం బలోపేతం కోసం కూనంనేని చేస్తున్న కృషిని పేదవర్గాల హర్షిస్తున్నాయి.

# జగదీశ్వర్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

మధిరరూరల్, మార్చి 14, ప్రభాతవార్త:



సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డిపై వేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని జడ్పీ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజ్ డిమాండ్ చేశారు. జగదీశ్వర్‌రెడ్డిపై అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మధిరలోని వైఎస్సార్ సర్కిల్‌లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ ద్వారా అమలుచేయని ఆరు గ్యారెంటీలను అమలు చేసినట్లు చెప్పించిందని, ఈ అబద్దాలపై అసెంబ్లీలో ప్రశ్నించినందుకు జగదీశ్వర్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేశారని విమర్శించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలుచేయాలని, వాటి కోసం ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కటికల సత్యనారాయణరెడ్డి, యన్నంశెట్టి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, షేక్.ఖాదర్, వేమిరెడ్డి పెద్దనాగిరెడ్డి, కోటేశ్వరరావు, ఆళ్ల నాగబాబు, రాంబాబు, పరిశా శ్రీనివాసరావు, కొత్తపల్లి నర్సింహారావు, కోట కోటేశ్వరరావు, వీరంశెట్టి సీతరామయ్య, కృష్ణమూర్తి, కప్పగంతుల పట్టాబి రామశర్మ, బత్తుల శ్రీనివాసరావు, ఆవుల గోపి, సంపసాల కొండ, ఒరుగంటి విజయ్, షేక్.సైదా, అబ్దుల్ ఖురేషీ, షేక్.జాన్‌సైదా, షేక్.మౌలాలి పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మధిరరూరల్, మార్చి 14, ప్రభాతవార్త:

మధిర మునిసిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు, పీఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు, ఏఐటీయూసీ మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మధిర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ) మహాసభ ఉప్పునూరు శ్రీను, గద్దల లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మునిసిపాలిటీలో పనిచేసే కార్మికులకు గత పాలకవర్గాలు, గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ల నిర్లక్ష్యం వలన పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు కట్టకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న కమిషనర్ అయినా కార్మికుల ఆవేదనను అర్థం చేసుకొని పెండింగ్‌లో ఉన్న వేతనాలు, ఇతర బకాయిలన్నింటిని ఈనెల చివరివరకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహాసభలో మునిసిపాలిటీలో 15మందితో నూతన కమిటీని కార్మికులు ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బెజవాడ రవిబాబు, అధ్యక్ష, కార్యదర్శులుగా చటారీ నాగేంద్రం, పుల్లూరి నరేష్, కోశాధికారిగా తగరం బాబు, కార్యవర్గ సభ్యులుగా జి.గోవర్ధన్‌రెడ్డి, జి.సుందర్‌రావు, జి.బాబు, ఆర్.మార్తమ్మ, జి.మార్తమ్మలను ఎన్నుకున్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఒక్క విద్యార్థి - ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు

**- సత్తా చాటిన మహ్మద్ హఫ్రీద్**

రుద్రంపూర్, మార్చి 14 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రుద్రంపూర్ గ్రామానికి చెందిన యువ ప్రతిభావంతుడు మొహమ్మద్ హఫ్రీద్ ఒకే సంవత్సరంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాల్లో సెలెక్ట్ అయి అందరి దృష్టిని ఆకర్షించాడు. అతను టీఎస్‌పీఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఎన్‌టీపీసీ, ఎస్ఎస్‌సీ, సీజీఎల్, జూనియర్ లెక్చరర్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ఏకకాలంలో ఐదు ఉద్యోగ అవకాశాలను సాధించాడు.సింగరేణిలో ఐఎన్‌టీయూసీ నేత మొహమ్మద్ రజాక్, ఫాతిమా దంపతులకు ఇద్దరు కుమారులు. మొదటి కుమారుడు మొహమ్మద్ పాషా జూనేద్ ఎంటెక్, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి వ్యాపారం చేస్తున్నాడు, రెండో కుమారుడు అయిన మొహమ్మద్ హఫ్రీద్ బీఈ మెకానికల్ ఇంజనీరింగ్ లో పట్టబద్ధుడై ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేశాడు. చదువుపై ఎనలేని ఆసక్తి ఉన్న అతను బీటెక్ పూర్తయ్యేలోపే పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాడు.ఆర్ఆర్‌బీ ఎన్‌టీపీసీ 2020 నోటిఫికేషన్‌లో సెంట్రల్ గవర్నమెంట్ ట్రెయిన్ మేనేజర్‌గా ఉద్యోగం సాధించి, తన ప్రిపరేషన్ కి అడ్డంకి అవుతుందని రిజైన్ చేసి పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాడు. ఆ క్రమం లో ఎస్ఎస్‌సీ సీజీఎల్ నోటిఫికేషన్ లో పోస్టల్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం సాధించాడు. ఆ తరువాత ఎస్‌సీసీఎల్‌లో జూనియర్ అసిస్టెంట్ పరీక్షలో 171వ ర్యాంక్ సాధించాడు. టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్ 4 లో జిల్లా ఫస్ట్ వచ్చిన అతను ప్రస్తుతం రెవెన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. తాజా గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1 లో 448 మార్క్స్ సాధించాడు, గ్రూప్-2 లో 377 మార్క్స్ తో స్టేట్ 313 ర్యాంక్ సాధించాడు, గ్రూప్ 3లో స్టేట్ 22వ ర్యాంక్ సాధించాడు. జూనియర్ లెక్చరర్ లో స్టేట్ 21వ ర్యాంక్ సాధించాడు."ఈరోజు నా కృషికి ఫలితం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపిక కావడం నాకు గర్వకారణం మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. నా విజయానికి నా తల్లిదండ్రుల సహాయం అమూల్యమైనది. వాళ్లు నాకు పూర్తిగా మద్దతు అందించారు, ఎప్పుడూ నన్ను ప్రోత్సహిస్తూ ఉండేవారు. ముఖ్యంగా కఠిన సమయాల్లో వాళ్ల మద్దతు నాకు బలాన్నిచ్చింది" అని మొహమ్మద్ హఫ్రీద్ తెలిపాడు.

# కాపు ఇంట హోలీ వేడుకలు



కొత్తగూడెం టౌన్, మార్చి 14 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపులక్ష్మీ, కాపు కృష్ణ టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ ఇంటి వద్దకు సింగరేణి కార్మికులు కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, మహిళాలు,ప్రజలు భారీ ఎత్తున చేరుకొని రంగులు చల్లుకొని హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

## అగ్గి రవికి నివాళులర్పించిన ఉపాధ్యాయులు..

**- నాడు.. తమ్ముడు ఇప్పుడు అన్న రోడ్డు ప్రమాదంలో మృతి**

అన్నపురెడ్డిపల్లి/చండ్రుగొండ ప్రభాతవార్త :


మృతుడు రవి ఫైల్ ఫోటో

పుట్టింది..... నిరుపేద కుటుంబంలో పుట్టిన . అన్నదమ్ములు ముగ్గురు ఎంతో కష్టపడి చదువుకొని ముగ్గురు టీచర్ ఉద్యోగాలు సాధించారు. పేదరికం వారి ఇంట్లో ఓడిపోయిన వారి మరణాలు మాత్రం కుటుంబాలను స్నేహితులును బాధపెడుతున్నాయి. యర్రగుంట గ్రామానికి చెందిన అగ్గి రాము టీచర్ ఉద్యోగం సాధించి గత ఏడు సంవత్సరాల క్రితం సొంత మండలం అయిన అన్నపురెడ్డిపల్లి మండలం జానికిపురం గ్రామంలో ఉపాధ్యుడుగా పని చేస్తూ ఓ శుభకార్యానికి ద్విచక్రవాహనం పై వెళుతూ రోడ్డు ప్రమాదంలో 2017 జనవరి 27 మృతి చెందగా అతని మరణం బాధ మరవక ముందే అదే కుటుంబంలో రాము అన్న రవి సొంత మండలంలో భీమునీగూడెం గ్రామంలో ప్రధానోపాధ్యాయుడు గా పని చేస్తూ వ్యక్తిగత పనులు నిమిత్తం ద్విచక్ర వాహనంపై గురువారం సత్తుపల్లి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయి ఖమ్మం ఓ హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అన్నదమ్ములు ఇద్దరు రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై నుండి పడి మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులు తోటి



ఉపాధ్యాయులు స్నేహితులు ఎంతో అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు అన్నదమ్ములుబయిన అగ్గి రాము, రవి మండలంలో పెద పిల్లలు చదువుకు కోసం విరాళాలు ఇస్తూ వారికి ఆర్థికంగా ఎంతో సహాయం అందించే వారు అంతే కాకుండా ఇరువురు సెటిల్ ఆటలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎన్నో పోటీల్లో బహుమతులు సాధించి మండలంలో వున్న పలువురు క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచినారు. వారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రవి పార్థివ దేహాన్ని పలువురు ఉపాధ్యాయులు, స్నేహితులు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేదరికం ఆ ఇంట్లో గెలిచిన విధి ఆడిన ఆటలో మాత్రం ఓడిపోయి మండల ప్రజలకు మర్చిపోలేనంతగా దుఃఖాన్ని మిగిల్చింది ....


అన్నదమ్ముల ఫైల్ ఫోటో

## రామ భక్తుల సేవలో సాకేతపురి

బూర్గంపహాడ్, మార్చి 15,ప్రభాతవార్త:



సాకేతపురి ఆంజనేయస్వామి సేవా సమితి ధర్మ జాతర సమితి సాకేత్ పూరి వర్తక సంఘం ఆధ్వర్యంలో పాదయాత్రగా వస్తున్న భక్తులకు చల్లటి మంచినీరు ,మజ్జిగ, బిస్కెట్, టీ అందించారు. ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో గత 41 రోజులగా నియమ నిష్ఠలతో శ్రీరాములవారి పెళ్లి కొరకు గోటి తలంబ్రాలు వివిధ ఆలయాల కేంద్రముగా వలిచిన భక్తులు సాకేతపురి సారపాక మీదుగా భద్రాచలం చేరుకోవాల్సి ఉంటుంది. పాదయాత్రగా వస్తున్న భక్తులకు సారపాక నాలుగు రోడ్ల కూడలిలో చల్లటి మంచి నీరు, బిస్కెట్ ప్యాకెట్లు టీ వితరణ సుమారు 1000 మంది రామభక్తులకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వితరణ చేశారు .ఈ కార్యక్రమంలో ఎం. వి. సుబ్రహ్మణ్యం, కమల్ సాహు, గోపి కిషోర్, నాగభూషణ శాస్త్రి, సంతోష్ రవితేజ, నాగేంద్రబాబు ,గోవర్ధన్ , తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలో గాంధీనగర్ కృష్ణుడు గుడి, శ్రీరామ్ పురం ఆంజనేయ స్వామి ఆలయం , సాకేతపురి ఆంజనేయ స్వామి ఆల్నయ, భాస్కర్ నగర్ రామాలయం, నుండి గత 48 రోజులుగా నియమనిష్టలతో రాముల వారి పెళ్లి కొరకు గోటి తో తయారు చేసిన తలంబ్రాలు భక్తులు పాదయాత్రగా ఉదయం 6 గంటలకు బయలుదేరి 7 గంటలకు భద్రాచలం చేరుకుని, భద్రాచలం రాముని సన్నిధికి వెళ్లి అక్కడ పసుపు కొట్టి తలంబ్రాలు కలిపి, తలంబ్రాల బియ్యాన్ని భద్రాచలం దేవాలయం లో అందజేశారు.

## ఊరువాడ హోలీ సంబరాలు

బూర్గంపహాడ్ ,మార్చి 15,ప్రభాతవార్త;



హోలీ సందర్భంగా శుక్ర వారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఊరువాడ హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో యువత చిన్న పిల్లలు రంగులు చల్లుకుంటూ కేరింతలతో ఆనందంగా హోలీ జరుపుకున్నారు. సారపాక ప్రధాన కూడలిలో యువత పెద్ద ఎత్తున పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. తండాల్లో పలువురు మహిళలు నృత్యాలు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల నడుమ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.

## మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గం.....!

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలంసమస్త మానవాళికి మార్క్ రాసిన గ్రంథమే మార్గదర్శమని మానవ కళ్యాణానికి మార్క్బ జమే మార్గమని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ బి నర్సా రెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్లు మార్క్బ 142వ వర్ధంతి సభలో ఎంబీ నర్సా రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా రానున్న ఆర్థిక సంక్షోభానికి మార్స్ గ్రంథమే ప్రత్యన్యాయం అని నర్సా రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్దాలకు సామ్రాజవాదాలు అవలంబిస్తున్న ఆర్థిక విధానాలే కారణమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను సమీకరించి పోరాటాలను నిర్మించడమే మార్క్బ ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు డి సీత లక్ష్మి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు కుంజా శ్రీనివాస్ సంద్ర భూపేంద్ర కోరాడ శ్రీనివాసరావు రవి డి రామకృష్ణ ముత్తయ్య తదితరులు పాల్గొని మాకు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

## వివాహిత మహిళ అదృశ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. ఏఎస్ఆర్ కాలనీకు చెందిన పతివాడ వాసవి అనే 24 సంవత్సరాల మహిళ శుక్రవారం ఉదయం అదృశ్యమైంది. కుటుంబసభ్యులు ఆచూకీ కోసం అన్వేషించగా ఫలితం లేకపోవడంతో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పట్టణ ఎస్సై విజయలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళ ఆచూకీ తెలిసినా లేదా కనుగొన్న వారు 8712682160ను సంప్రదించాలని కోరారు.




## ఘనంగా హోలీ వేడుకలు

చండ్రుగొండ ప్రభాతవార్త :



హోలీ వేడుకలు చండ్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తీరొక్క రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధాన కూడళ్లలో యువత నృత్యాలు చేసుకుంటూ సందడి చేశారు. ఇక చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హోలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. హోలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శివరామకృష్ణ తమ సిబ్బందితో అన్ని గ్రామ పంచాయితీలలో బందోబస్తు నిర్వహించారు.



## వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణం

అన్నపురెడ్డిపల్లి/చండ్రుగొండ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్య క్షేత్రాలలో ఒకటి అయిన శ్రీ బాలాజీ వేంకటేశ్వర దేవస్థానం ప్రాంగణం అంత బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఎంతో సందడగా మారింది. శుక్రవారం సాయంత్రం పలువురు ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం రాత్రి ఎదుర్కోలు కార్యక్రమం చేసి స్వామి వారిని పల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం రాత్రి 10:30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణన్ని అర్చకులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలతో కొలటాలతో భక్తులను అలరించారు.



# రైతులకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకోం

## - నాటి స్వాతంత్ర పోరాటం నుండి నేటి నల్ల చట్టాల వ్యతిరేక పోరాటంలో ఏఐకేఎస్ కీలకపాత్ర

## - రైతు సంఘం 3వ మండల మహాసభలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు

**బోనకల్, ప్రభాతవార్త :**

పాలకుల విధానాల వల్ల రైతులకు నష్టం వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు హెచ్చరించారు. మండలంలోని గోవిందాపురం (ఎల్) లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు తమ్మారపు భద్రయ్య ప్రాంగణంలో జక్కుల రామారావు అధ్యక్షతన జరిగిన మూడవ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాసభల గౌరవార్థం ఏఐకేఎస్ జెండాను సీనియర్ నాయకులు పారుపల్లి నరసింహారావు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1936లో స్వాతంత్ర సంగ్రామంలో రైతులను ఐక్యపరిచేందుకు ఏఐకేఎస్ ఏర్పడిందన్నారు. నాటినుండి నీటి వరకు ప్రభుత్వాలను రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. జమీందారీ జాగీర్ దారి విధానాలకు వ్యతిరేకంగా స్వాతంత్రానికి పూర్వమే పోరాడిన ఘన చరిత్ర ఏఐకేఎస్ కు ఉందన్నారు. స్వామి సహజనంత సరస్వతి, రామ్ మనోహర్ లోహియా, లోక్ నాయక్ జై ప్రకాష్ నారాయణ, ఈఎస్ నంబూద్రి పాద్, తెలుగు రాష్ట్రాలలో చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి ఎందరో మహోన్నతమైన వ్యక్తులు రైతుల పక్షాన పోరాడి ఈ రైతు సంఘాన్ని స్థాపించారన్నారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో జమిందార్ లో జాగిరిదారులు దేశ్ముఖలు దేశ్పాండేలు అంతమైపోయి 10 లక్షల ఎకరాలు రైతుల చేతుల్లోకి వచ్చాయన్నారు. అప్పటి వరంగల్ జిల్లాలో అంతర్భాగంగా ఉన్న ప్రస్తుత ఖమ్మం జిల్లాలో దాదాపు 49వేల ఎకరాలను పేదలకు పంపిణీ చేయడానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమే కారణమన్నారు. ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వాలు ఆలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకపక్క పాలకులు తప్పుడు విధానాలతో, నల్ల చట్టాలతో రైతులకు అన్యాయం చేస్తుంటే వాతావరణం లోని మార్పులు, అతివృష్టి ,అనావృష్టి లాంటి రుగ్మతలు, అంతు చిక్కని వైరస్లతో రైతులు ఎన్నడూ చూడని తీవ్రమైన కష్టాలను చూస్తున్నారని ఆయన వాపోయారు. పండిన పంటకు ధర నిర్ణయించే హక్కు రైతుకు లేకపోవడంతో పంట గిట్టుబాటు



కాక అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో తయారుచేసిన ఏ వస్తువు కైనా ధరను నిర్ణయించే హక్కు తయారీదారుడికి ఉన్నప్పుడు పండించిన పంటకు ధన నిర్ణయించే హక్కు రైతుకు ఎందుకు ఉండదని ఆయన ఈ సందర్భంగా పాలకులను ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా ఇంకా కాలవల్లో నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయంటే పన్నుల రూపంలో ప్రజల చెల్లించే డబ్బులు ఎటు పోతున్నాయో అర్థం చేసుకోవాలన్నారు. సాగర్ నీళ్ల కోసం జరిగిన పోరాటంలో 14 రోజులపాటు జైలు జీవితాన్ని గడిపిన రైతు నాయకులు జక్కుల రామారావుని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తానని పార్లమెంటు ఎన్నికలకు ముందు మోడీ హామీ ఇచ్చి రైతులకు క్షమాపణ చెప్పారని ఎన్నికల తరువాత ఆ హామీలను మరిచారన్నారు. పండిన పంటను పొలం నుండి ఇంటికి తెచ్చుకోవడానికే రైతు నానా ఇబ్బందులు పడుతున్నాడని , బోనకల్లు మండలం నుండి ఖమ్మం మార్కెట్ కు తరలించడానికే ఖర్చుతో కూడిన అంశమని భావిస్తున్నారని అటువంటి సమయంలో దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చు అని అనడంలో ఆంతర్యం ఏంటి అన్నారు. ఒక సంవత్సరానికి సంబంధించిన పంటను నిలువ చూసుకోవడానికే రైతు ఆలోచిస్తారని అట్లాంటిది లక్షల టన్నులు కూడా దాసుకోవచ్చు అని చెప్పడం వ్యాపారులను రైతులుగా చిత్రీకరించేందుకు కాదా అని ఆయన ప్రశ్నించారు . తక్షణమే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో పోరాటానికి సన్నద్ధం అవ్వాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బోనకల్ మండల కార్యదర్శి ఎంగల ఆనందరావు , జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల సహాయ కార్యదర్శి ఆకిన పవన్ , ఏఐకేఎస్ జిల్లా నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, కలకోట మోటమర్రి సొసైటీ డైరెక్టర్లు మరీదు వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు , రైతులు షేక్ బ్రహ్మం, ఏనుగు రామకృష్ణ, కొంగర కృష్ణయ్య, మాతంగి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బోనకల్ మండల నూతన కమిటీ ఎన్నిక

**బోనకల్. ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బోనకల్.మండల నూతన కమిటీ అధ్యక్షునిగా ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కొంగర భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా కలకోట గ్రామానికి చెందిన ఏలూరి పూర్ణచంద్రావు, గౌరవ అధ్యక్షునిగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పారుపల్లి నరసింహారావులలో పాటు 6 మంది ఆఫీస్ బేరర్స్, 11 మంది కార్యవర్గ సభ్యులు, 15 మంది కౌన్సిల్ సభ్యులతో మొత్తంగా 35 మందిని మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# మధిరలో బిఆర్ఎస్ పార్టీ నిరసన

## - పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**మధిర మార్చి 14 ప్రభాతవార్త :**



టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం మధిర పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ అమలు చేపట్టాలని ప్రశ్నించి న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం సస్పెండ్ చేయడం అంటే జగదీష్ రెడ్డి సస్పెండ్ చేయడం ను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వము గవర్నర్ ద్వారా అమలు చేయనటువంటి ఆరు హామీలను అమలు చేసినట్లుగా చెప్పించిందని ఈ అబద్ధాలపై అసెంబ్లీలో ప్రశ్నించి నందులకు గాను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గారిని అక్రమ సస్పెన్షన్ చేసింది అని ఈ అక్రమ సస్పెన్షన్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. రాబోయే మూడున్నర సంవత్సరాలు ప్రజలకి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని వాటి కోసం ప్రజల తరఫున ప్రతినిత్యం పోరాడుతామని, నిలదీస్తామని హెచ్చరించినారుఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కటికల సత్యనారాయణ రెడ్డి, యన్నంశెట్టి వెంకట అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరావు, షేక్ ఖాదర్, వేమిరెడ్డి పెదనాగి రెడ్డి, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, కప్పగంతుల పట్టాభి రామశర్మ, బత్తుల శ్రీనివాసరావు తదితరు లు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు

## - అయ్యప్ప బృందంచే మహా అన్నదాన కార్యక్రమం

**బోనకల్, ప్రభాతవార్త:**

బోనకల్ మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామ అయ్యప్ప స్వామి భక్తి బృందం వారు అయ్యప్ప జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ సందర్భంగా శుక్రవారం లక్ష్మీపురం శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్త బృందం అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేక అర్చనలు, భక్తి శ్రద్ధలతో చేసి, అనంతరం మహానదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించి భక్తి పారవశ్యంతో తరించారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప బృందం సభ్యులు, చింతల గోవిందరావు, నంద, మేడేపల్లి శ్రీనివాస చారి, మేడేపల్లి రామకోటయ్యచారి, వేముల వీరభ్నద్ర, పులుసు నరేంద్ర, పులుసు రాజా, నల్లమోతు సురేష్, వేణు, గోపి, తదితర అయ్యప్ప భక్తి బృందం పాల్గొన్నారు.



# ఆత్మ డైరెక్టర్ ఆదిమూలం మృతి..

**మధిర మార్చి 14 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీనివాస్ (45) గుండెపోటుకు గురై గురువారం రాత్రి మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకుని చికిత్స పొందుతున్న క్రమంలో మరోమారు గుండెపోటు రావడం తో మృత్యువాత పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన కాంగ్రెస్ పార్టీ కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజయం కొనసాగుతూ వస్తున్నారు. ఈ ఈయన మృతి చెందిన వార్త తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సతీమణి నందిని విక్రమార్క కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. శుక్రవారం ఆదిమూలం పార్థివదేహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, స్థానిక నాయకులు సూరంశెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యంబాబు, రంగా హనుమంతరావు, చావా వేణు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, బాజీ కర్నాటి రామారావు, రమణ నాయక్ అద్దంకి రవి లతోపాటు పలువురు నాయకులు ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, టిడిపి రాష్ట్ర నాయకులు డా. వాసిరెడ్డి రామనాథం, టిఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్ లతో పాటు, ఆయన మిత్రులు పలువురు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలి

**మధిర మార్చి 14 ప్రభాతవార్త:** మధిర మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందికి ఔట్సోర్సింగ్ సిబ్బందికి చెల్లించాల్సిన వేతన బకా యిలు తక్షణమే చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు ఏఐటిసి డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మధిర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుభంధ ) మహాసభ ఉప్పునూరు శ్రీను, గద్దల లక్ష్మిల అధ్యక్షతన ఆదివారం స్థానిక ఆర్టీసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభకు బెజవాడ రవి, ఏఐటీయూసీ మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి హాజరైనారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ మధిరమున్సిపాలిటీ లో పనిచేసే కార్మికులకు గత పాలక వర్గాలు, గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ల నిర్లక్ష్యం వలన కార్మికులకు పీ ఎఫ్, ఈ ఎస్ ఐ బకాయిలు కట్టకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోయినారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పుడున్న కమిషనరైనా కార్మికుల ఆవేదన అర్థం చేసుకొని పెండింగలోఉన్న జీతాలు, ఇతర బకాయిల్ని మార్చి నెలాఖరువరకు చెల్లించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.ఈ మహాసభలో మధిర మున్సిపాలిటీ లో 15మందితో నూతన కమిటీని కార్మికులు ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులు గా బెజవాడ రవి,అధ్యక్షులు గా చటారీ నాగేంద్రం, కార్యదర్శి గా పుల్లూరి నరేష్, కోశాధికారిగా తగరం బాబు,కార్యవర్గ సభ్యులుగా బి గోవర్ధనరెడ్డి, బి సుందర్రావు,బి బాబు, ళి మార్తమ్మ, బి మార్తమ్మ లను ఎన్నుకోవడం జరిగింది.

# రంగులు చల్లుకొని... కేరింతలు కొడుతూ...

## - హోలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మార్చి 14 – ప్రభాతవార్త:** ఎప్పుడూ శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై బిజీబిజీగా ఉండే పోలీసులు





ఒక్కసారిగా రంగులు చల్లుకుంటూ... కేరింతలు కొడుతూ... హోలీ వేడుకలను సంబురంగా జరుపుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆధ్వర్యంలో హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో, జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో అంబరాన్నంటేలా హోలీ సంబురాలు నిర్వహించారు. స్వయంగా జిల్లా బాస్ ఎస్పీ రోహిత్‌రాజు అందరికీ రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. బ్యాండ్ మెడలో వేసుకొని దాన్ని కొడుతూ స్టెప్పులేశారు. అందరితో కొత్త ఉత్తేజాన్ని నింపారు. ఎప్పుడూ కేసులు, అక్కడ ఇక్కడ ఎక్కడో ఒకచోట ఏదో ఒక చోరీ కానీ, గొడవలు కానీ, గంజాయి తరలింపు ఇలా ఏదో ఒక కేసుతో బిజీగా ఉండే పోలీసులంతా ఒకేచోట చేరి సంబురాలు జరుపుకోవడం కనువిందును కలిగించింది. పోలీసు అధికారులు, సీఐలు, ఎస్సైలతో కలిసి ఎస్పీ రోహిత్‌రాజు హోలీ వేడుకలను జరుపుకున్నారు.

# పర్ణశాల రామాలయంలో శ్రీరామనవమి కళ్యాణక్రతువులు ప్రారంభం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దివ్య క్షేత్రమునకు అనుబంధ ఆలయమైన పర్ణశాల నందు శ్రీరామనవమి కళ్యాణ క్రతువులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పసుపు కొట్టుట, శ్రీరామనవమి కళ్యాణాక్షతలు కలుపుట, తదుపరి వసంతోత్సవం మరియు స్వామివారికి విశేష స్నపనం కార్యక్రమాలను అర్చకస్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానికంగా ఉండే భక్తులు, తిరుపతి నుండి సేవా బృందం వారు సుమారు 200 మంది హాజరై దిగ్విజయం చేశారు. ఆలయం తరుపున ఉత్సవ కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించి, వచ్చిన భక్తులందరికీ స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు కిరణ్ కుమార్ ఆచార్యులు, ప్రతాపం, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు, వెంకట ఆచార్యులు పాల్గొని అన్నారు.





# భద్రాచలంలో ఘనంగా హోలీ వేడుకలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో శుక్రవారం హోలీ పౌర్ణమిని పురస్కరించుకుని పెద్దలు, పిల్లలు, మహిళలు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. సప్త రంగులను చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ సంఘాలు, అసోసియేషన్లు, ఉద్యోగ సంఘాలు, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఈ వేడుకలు జరిగాయి. గిరిజనులు, బంజారాలు ఉదయమే లేచి తలంటు స్నానం చేసి తమ ఇష్టదైవాన్ని కొలుచుకున్నారు. అనంతరం హోలీ పండుగను వేడుకలను నిర్వహించారు. పలు ప్రదేశాల్లో సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకుని డాన్సులు చేశారు. చిన్నారులు నీళ్ళతో ఆడిన ఆటలు అబ్బురపరిచాయి. హోలీ అనంతరం పలువురు యువకులు గోదావరి స్నానానికి పయనమయ్యారు. గోదావరి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ బరపాటి రమేష్ పోలీసు సిబ్బందిని నియమించారు. అందుబాటులో గజ ఈతగాళ్ళను సైతం ఏర్పాటు చేశారు. హోలీ పండుగ సందర్భంగా యువకుల మధ్య గొడవలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు. పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ పట్టణ ప్రధాన కూడళ్ళలో డ్రంక్ డ్రైవ్ టెస్టులను నిర్వహించారు. హోలీ పండుగ ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని సూచించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా హోలీ సంబురాల్లో పాల్గొనడంతో వేడుకలు ఉత్సాహభరితంగా, ఆకాశాన్నంటాయి.



స్నేహితుల ఆధ్వర్యంలో



టీఎన్జీవో ఆధ్వర్యంలో



కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో

# సత్తుపల్లి సబ్ జైలర్ ఇద్దరూ కానిస్టేబుల్స్ సస్పెన్షన్

## -అండర్ ఖైదీ పరారీ ఘటనలో జైళ్ళ శాఖ సీరియస్

## వార్త కథనాలకు జైళ్ళ శాఖ స్పందన

**సత్తుపల్లి మార్చి 14 ప్రభాతవార్త**



సత్తుపల్లి సబ్ జైల్లో భార్యపై హత్యాయత్నం చేసి అండర్ ట్రయల్ ఖైదీగా ఉన్న పెండ్ర రమేష్ జైలు బయట మంగళవారం శుభ్రం చేస్తుండగా పోలీసులు కళ్ళు కప్పి పరారైన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించిన విషయం విధితమే. అండర్ ట్రయల్ ఖైదీగా ఉన్న పెండ్ర రమేష్ అశ్వరావుపేట మండలం ఆసుపాక గ్రామం భార్యపై హత్యాయత్నం కేసులో గత నెల మూడో తేదీన అండర్ ఖైదీగా జైల్లో చేరాడు. వార్త దినపత్రికలో ఖైదీ పరారైన ఘటన బుధ, గురు వారాలు రెండు రోజులు పాటు వరుస కథనాలు ప్రకటించటంతో జైళ్ళ శాఖ వరంగల్ డిఐజి ఎం సంపత్ ఉమ్మడిఖమ్మం జిల్లా సబ్ జైళ్లా శాఖ అధికారి జి వెంకటేశ్వర్లు స్పందించి బుధవారం సత్తుపల్లి సబ్ జైలును తనిఖీ చేయడం జరిగింది. అండర్ ట్రయల్ ఖైదీ జైలు బయట నుంచి ఎలా పరారయ్యాడు దీనికి బాధ్యులు ఎవరు ఖైదీ పట్ల అజాగ్రత్త నిర్లక్ష్యం గా ఎందుకు వ్యవహరించారు తదితర విషయాలను జైళ్ళ శాఖ అధికారులు పరిశీలించడం జరిగింది. ఖైదీ పరారీ విషయంలో నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వ్యవహరించి నందుకు సత్తుపల్లి జైల్ సూపరింటెండెంట్ సోమరాజు ప్రవీణ్ కానిస్టేబుళ్లు మారేశ్వర రావు, శ్రీనులను, బాధ్యులను చేస్తూ జైళ్ళ శాఖ వరంగల్ డిఐజి ఎం సంపత్ సస్పెండ్ చేస్తూశుక్రవారం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సత్తుపల్లి సబ్ జైల్ సూపరింటెండెంట్ గా మధిర జైలు సూపరింటెండెంట్ ను తాత్కాలిక ఇన్చార్జిగా ఇవ్వటం జరిగింది.

# ఘనంగా శ్రీసంతాన వేణుగోపాలస్వామి తిరుకల్యాణం

**బూర్గంపహాడ్ ,మార్చి 15,ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఐరవెండి గ్రామంలో గోదావరి నదీతీరాన కొలువైన శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాలస్వామి + తిరుకల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణలు, మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12.06 గంటలకు



స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. తాళ్లూరి రాజాశ్రీకృష్ణగాయత్రీ, తాళ్లూరి జయశేఖర్‌నీలిమ దంపతుల సౌజన్యంతో నిర్వహించిన ఈ కల్యాణంలో తాళ్లూరి జయ శేఖర్ నీలిమ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు స్వర్ణ కిరీటాలు బహూకరించారు .తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యతో పాటు ఎన్నారైలు డాక్టర్ అనితారాణిగొట్టిపాటి ప్రవీన్‌కుమార్, ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ విజయ రేణుక దంపతులు కుటుంబసభ్యులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు వైభవంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామివారికి తాళ్లూరి కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణానికి వచ్చిన భక్తులకు భారీగా అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు,బిఆర్ఎస్



పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి రమేష్, చేకూరి ప్రసాద్, మదపాటి ప్రకాష్, మోహనరావు, తాళ్లూరు జగన్నాధరావు, మహంకాళి రామారావులతో పాటు, వివిధ గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**మంచుకొండ లిఫ్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**



ఖమ్మం మార్చి 14, ప్రభాతవార్త

రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,!! రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ల్యాబ్, ప్రెజర్ మెయిన్స్, కంట్రోల్ ప్యానెల్స్, మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ, డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని, మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని, ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు. రైతులతో ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని, రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలని మంత్రి అన్నారు. ఈ తనిఖీలలో మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్తు అంతరాయ తగ్గింపునకు యుద్ధ ప్రాతిపదికన ప్రణాళిక

**పునరుద్ధరణ చర్యలకు ఎమర్జెన్సీ రీస్టోర్ బృందాలు**

**ఉప కేంద్రాల్లోముందస్తు వేసవి కార్యచరణ**

**24/7 అందుబాటులో ఆరుగురు సభ్యులు**




క్రైమ్ ఖమ్మం మార్చి 14 ప్రభాతవార్త :

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు శాఖ పక్కా ప్రణాళికతో పకడ్బందీ వ్యూహాన్ని రూపొందిస్తున్నారు, ప్రతినిత్యం ఏదో కారణాలతో అడపాదడపా విద్యుత్ సరఫరా నిలిచిపోతూనే ఉంటుంది, ఖమ్మం సర్కిల్ పరిధిలోని వినియోగదారులకు ఎలాంటి అంతరాయాలు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టానికి శ్రీకారం చుట్టారు, ప్రకృతి వైపరీత్యాలు సాంకేతికపరంగా జ్యూస్ సమస్యల వలన ఏర్పడే అంతరాయాలను బ్రేక్ డౌన్ బృందాలను ఏర్పాటు చేశారు, ముందస్తుగా నిర్ణయించిన ప్రకారం ఈ ఆర్ టి వాహనాల ద్వారా జిపిఆర్ఎస్ పరంగా వేగంగా వెళ్లి పరిష్కరించడానికి దోహదపడుతుంది, ఉప కేంద్రాలో సైతం వేసవి కాలాను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలో భాగంగా ఏర్పాట్లు చేస్తూ ఇంటర్ లింకు లైన్లు చార్జ్ చేస్తున్నారు, దీనివలన ఏదైనా కారణాల వల్ల లైన్ లో సాంకేతికంగా సరఫరాల అంతరాయం కలిగినప్పుడు ఈ అవకాశం వినియోగదారులకు ఎంతో ఉపయోగపడుతుంది, ఇలాంటి లైల ద్వారా లోడు నిర్వహణ విద్యుత్ సరఫరా పునరుద్ధరణ సమర్థవంతంగా జరుగుతుంది, కొత్తగా ఏర్పాటుచేసిన ఈ బ్రేక్ డౌన్ లో ఆరుగురు సభ్యులతో పాటు 24/7 నిత్యం పర్యవేక్షి స్తూ అందుబాటులో ఉంటారు, ఆమ్లెట్ తరహాలో వెంటనే లొకేషన్ పునరుద్ధరించడానికి మార్గం సులువు అవుతుంది, మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా




అందించడానికి సిబ్బంది చేస్తున్న కృషి అందుకు తీసుకోవాల్సి న అన్ని రకాల చర్యలతో ఉప కేంద్రాలను మెరుగుపరుస్తున్నారు, ఉప కేంద్రాల ద్వారా సరఫరా అవుతున్న విద్యుత్తు అవసరాల వినియోగం రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు,




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# నేడు భీమ్‌దీక్ష ప్రారంభం

**డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ రాక**

**నెల రోజుల పాటు శ్వేరో పవిత్ర మాసం వేడుకలు**

ఖమ్మం ప్రభాతవార్త:

డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో నేటి నుంచి నెల రోజుల పాటు జ్ఞానం కోసం భీమ్ దీక్ష నిర్వహిస్తున్నట్లు శ్వేరో రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరగట్టు బాల ప్రసాద్ తెలిపారు. ఖమ్మంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్థూపం వద్ద నేడు శనివారం ఉదయం 10.00గంటల నుంచి భీమ్ దీక్ష కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఐపిఎస్ అధికారి డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. అక్షరం,ఆరోగ్యం ,ఆర్థికం,ఆత్మగౌరవం నినాదంతో నెలరోజులపాటు మార్చి 15 నుండి ఏప్రిల్ 14వరకు వివిధ రూపాల్లో దీక్ష కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. మార్చి 15న నేలకొండపల్లిలో దీక్ష ప్రారంభం అవుతుందని శ్వేరో జ్ఞాన ఖడ్గ దారణ, శ్వేరో పవర్ నీమ్స్, పల్లె బస్తీ నిద్ర, అనంతపల్లి బిక్కునూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 24న వరంగల్ కెయు క్యాంపస్‌లో పుస్తక పఠనం, మార్చి 26న సూర్యపేటలో జ్ఞాన ముగ్గులు, మార్చి 31న గద్వాల్‌లో ఆరోగ్య జాతర, ఏప్రిల్ 4న భీమ్ విద్యానిధి, ఏప్రిల్ 5న కరీంనగర్‌లో శ్వేరో స్వద సునామీ, ఏప్రిల్ 10న పరిగిలో భీమ్ విందు ఏప్రిల్ 13న ఆకునూరులో సర్కిల్ సందర్శన, ఏప్రిల్ 14న రంగారెడ్డిలో భయదహనం, ఏప్రిల్ 14న భీమ్ దీక్ష ముగింపు సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్వారోస్ నెట్‌వర్క్ రాష్ట్ర వ్యాప్తంగా పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్షలు మహానీయులకు ఘన నివాళులు అర్పిస్తూ పూజగదితో పాటు పుస్తకాల గదిని నిర్మించుకోవాలని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. నేడు నేలకొండపల్లిలో ప్రారంభం కానున్న ఈ దీక్షలకు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొంటున్నారని ఈ దీక్షలో దాదాపు 2వేల మంది పుస్తక పఠనం దీక్షలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మొండి తోక వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఉద్యోగుల కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్ గా కోలా రాంబాబు ఎన్నిక

క్రైమ్ ఖమ్మం మార్చి 14 ప్రభాతవార్త



తెలంగాణ (టీఎన్జీవో) ఉద్యోగుల కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్ గా కోలా రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, తెలంగాణ రాష్ట్ర టీజీవో సంఘ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు ప్యానల్ విజయకేతనం ఎగరవేసింది ఈ ప్యానెల్ లో మొత్తం ఏడుగురు డైరెక్టర్లుకు ఎన్నిక నిర్వహించాల్సి ఉంది, ఏలూరు తో సహా తన ప్యానల్ లో మరో ఆరుగురు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు, గడువుముగిసేసరికి ఏడుగురు మాత్రమే నామ పత్రాలు దాఖలు చేయడంతో ఏకగ్రీవం ఎన్నికైనట్లు ప్రకటించారు, జనరల్ కేటగిరిలో. ఏలూరు శ్రీనివాసరావు, కోలా రాంబాబు, గంగవరపు బాలకృష్ణ, ఎర్ర రమేష్, మహిళలకు రిజర్వేషన్ స్థానాల్లో, జి మృదుల, ఉప్పల సరిత, లేనియెడల ఎస్టీ కేటగిరిలో, బి శ్రీధర్ సింగ్ నామ పత్రాలు అందజేశారు, పరిశీలన అనంతరం హైకోర్టు తుది తీర్పు వచ్చిన వెంటనే ఎన్నికల అధికారి అవధానుల శ్రీనివాసరావు, తెలిపారు.

# హోలీ రంగోలీ..రంగోలీ...

**- ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి14 ః




మణుగూరు మండల ప్రజలు ఆనందోత్సవాలతో శుక్రవారం హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. అందరూ రంగులు పూసుకుని ఆనందం పంచుకున్నారు. యువత ఆనందోత్సవంతో రంగులు జల్లుకుని కేరింతలు కొట్టారు. ఆయా పార్టీల, యూనియన్ల కార్యాలయాల్లో నాయకులు హోలీ సంబురాలు జరుపుకున్నారు. యువకులు, పిల్లలు ఆటాపాటలతో మస్తుగా



ఎంజాయ్ చేసారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హోలీ వేడుకల్లో పాల్గొని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లోకి కొత్తదనాన్ని ఆహ్వానించే హోలీ పండుగ భారతీయ సంప్రదాయమని, ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరస్పర ప్రేమ, సహృద్భావం, ఆప్యాయతలు హోలీ పండుగ సందేశాలను ఇస్తాయని అన్నారు. మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతరావు, మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీఐ సతీష్ కుమార్, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, మండలంలోని పలు పార్టీ నాయకులు, అసోషియేషన్ల, అంబేద్కర్ సేవా సమితి, నేతాజీ వాకర్స్,యూనియన్ల, యూత్ నాయకులు కలిసి రంగులు జల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పార్టీల నాయకులు, యువత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సంతోష్ నగర్‌లో హోలీ సంబరాలు




మణుగూరు, ప్రభాతవార్త, మార్చి14 ః

మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం హోలీ సంబరాలు జరుపుకున్నారు. అందరూ కలిసి రంగులు జల్లుకున్నారు. తొలుత కేక్‌కట్ చేసి హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అత్యంత వైభవంగా శ్రీవేణుగోపాలుని కళ్యాణం

**-తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 ః

మండలంలోని రామానుజవరం గ్రామంలో పవిత్ర గోదావరి నది ఒడ్డున గల శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో, మణుగూరు గ్రామంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాల నుండి భారీ సంఖ్యలో భక్త జనం తరలి వచ్చారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు ఆలయ కమిటీల నిర్వహకులు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలోని సమత్ బట్టుపల్లి పంచాయితీ బుర్ధారం అటవీ ప్రాంతంలో వెలసియున్న జ్వాలా లక్ష్మీ నరసింహ స్వామి వారిని, చొప్పల గ్రామంలోని ముసలమ్మ తల్లిని హోలీ పండగ సందర్భంగా శుక్రవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు ఘనస్వాగతం పలికారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని నరసింహ స్వామిని కోరుకున్నానని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్,నియోజకవర్గ మహిళ నాయకురాలు పోలె బోయిన శ్రీవాణి,మండల నాయకులు ఎర్ర సురేష్ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా

**- మాజీ ఎమ్మెల్యే, బీఆరఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు.**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి14 ః



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై భైఠాయించి రాస్తా రోకొ నిర్వహించి నిరసన తెలిపారు. అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తే జీర్ణించుకోలేక అసెంబ్లీ నుండి జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అభివృద్ధి కోసం నీలదీస్తే సభ నుంచి సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను అడ్డుకుంటామని అన్నారు. ఇప్పుడికైన ఒంటెద్దు పోకడలను మార్చుకోవాలన్నారు. ఇచ్చిన అన్ని హామాలను అమలు చేయాలని అప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీనుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మణుగూరు పట్టణంలోరోడ్డుపై భైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును పోలీసలు అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, నూకారపు రమేష్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాసరావు, అక్కి నర్సింహారావు, జావీద్ పాషా, రుద్ర వెంకట్, వడ్లూరి రాంబాబు, తురక రామకోటి, ప్రమీల,మాధవి. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ రాజ్ కుమార్

పినపాక ప్రభాత వార్త, మార్చి 14:

లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కారం చేసినందుకు గాను ఇ బయ్యారం ఎస్సై రాజకుమార్ కు,కోర్టు కానిస్టేబుల్ కిషోర్ కు ప్రభుత్వం తరఫున ఉత్తమ ప్రశంసా పత్రం లభించింది.ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ఎస్ఐ రాజకుమార్, కానిస్టేబుల్ కిషోర్ అందుకున్నారు. అనంతరం ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. ప్రజలు వివాదాలకు దూరంగా ఉంటూ స్నేహపూర్వక వాతారణంలో సమాజంలో జీవించాలని ఆయన కోరారు.ఉత్తమ ప్రశంసా పత్రంను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ రాజ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.



# దోపిడి రహిత నవసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు కారల్‌మార్క్స్

*గార్ల, మార్చి14 ప్రభాతవార్త:*

మనిషిని మనిషి దోపిడిచేసే విధానాన్ని అంతం చేసే మార్గాన్ని చూపి శ్రమదోపిడిలేని నవసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు కారల్‌మార్క్స్ అని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. జర్మన్‌శాస్త్రవేత్త, ఆర్థిక, సామాజికశాస్త్రవేత్త, సోషలిస్ట్ విప్లవకారుడు కారల్‌మార్క్స్ 142వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో సిపిఎం ఆద్వర్యంలో వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టిమండల కార్యదర్శి అలవాల సత్యవతి ఏర్పాటు చేసిన కారల్‌మార్క్స్ చిత్రపటానికి జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు శ్రీనివాస్, నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పనిగంటల తగ్గింపు, జీవించడానికి సరిపడ వేతనాలు, మెరుగైన పరిస్థితులు, ప్రజాస్వామిక హక్కుల కోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారి, భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయడంలో శ్రమదోపిడి తీరుతెన్నులపై ప్రపంచం మేలుకొలిపే విధంగా రచనలు చేశారని సూచించారు. అతికొద్దిమంది యజమానులు చట్టరిత్య దోచుకోవడంతో శత సహస్ర కోటేశ్వరులు కాగలుగుతున్నారని తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడన్నారు. శ్రమదోపిడి



అరికట్టెందుకు పోరాటమే మార్గంగా సమసమాజ నిర్మాణానికి బాటలు వేశారన్నారు. దోపిడి లేని నవసమాజ స్థాపనకు తనజీవితాన్ని త్యాగం చేసిన విప్లవకారుడని, మహోన్నతుడని కొనియాడారు. కారల్‌మార్క్స్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అలవాల రామకృష్ణ, సంగు నాగేంద్ర పవన్ కుమార్, నాగేశ్వరరావు, శ్యామ్, కందునూరి సుజాత, నాగమణి, ఉమావతి, తదితరులున్నారు.

# మండలంలో ఘనంగా రంగురంగుల హోళి సంబురాలు

*గార్ల, మార్చి14 ప్రభాతవార్త:*



ప్రకృతి పరమైన వివిధ రంగులను, కుంకుమలను చల్లుకొని మండలంలోని యువతి యువకులు, పోలీస్‌సిబ్బంది, మహిళలు, ప్రముఖులు, నాయకులు శుక్రవారం ఆనందోత్సవాల నడుమ రంగురంగుల హోళిపర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతియేటా పౌర్ణమికి ముందు రోజు పరమేశ్వరుడు తన మూడోకన్ను తెరిసి కాముడిని భస్మీపటలం చేసి నందుకు గాను ప్రతి యేటా హోళి ముందు రోజు రాత్రి కాముడిని దహనం చేయడం ఆనవాయితిగా వస్తుందని పురాణాలు చెపుతున్నట్లు ప్రముఖులు పెర్కొన్నారు. పిల్లలు వారం పాటు ఆడుకున్న హోలి కర్రలతోను, యువత, ప్రజలు పౌర్ణమి గురువారం రాత్రి గడ్డితో బొమ్మను చేసి దహనం చేశారు, స్థానిక నెహ్రూసెంటర్‌లో ప్రముఖులు పిడకలు, కర్రలు పేర్చి కాముడిని దహనం చేయడం మరుసటి రోజున హోళీ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మండల కేంద్రంలో వివిధ పార్టిల నాయకులు, యువత, ప్రముఖులు, బావలు, మరిధి, వదిన మరదల్లు వరుస, స్నేహితులు ఒకరి నోకరు కలుసుకొని రంగులు చల్లుకొని హోళీపండుగను సంబురంగా జరుపుకున్నారు. పోలీస్‌సిబ్బంది కుంకుమలు చల్లుకొని హోళిశుభాకాంక్షలు తెలుపుకున్నారు. 10వ తరగతి పూర్వ విద్యార్థులు వడ్లమూడి దుర్గాప్రసాద్, మాచర్ల సుందర్‌కుమార్, భద్రునాయక్, కొందరు కలిసి తమ మిత్రుల ఇంటివద్దకు వెళ్ళి కుంకుమలు చల్లుకొని కుటుంబ సభ్యులకు హోళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా హోళీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# చెరువు మట్టి తోలకాలకు వెళ్తూ ప్రమాదానికి గురైన మినీ టిప్పర్ లారీ..?

–డ్రైవర్‌కు తప్పిన ప్రమాదం

**బయ్యారం,మార్చి14,ప్రభాతవార్త:** మండలంలోని బయ్యారం పెద్దచెరువులో కొంతమంది ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులో మట్టి తొలేందుకు రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా మినీ టిప్పర్ లారీలు వినియోగి స్తున్నట్లు సమీప గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గురువారం రాత్రి బయ్యారం చెరువు నుండి మట్టి తొలేందుకు వెళ్లిన టిప్పర్‌లు ఒకదాని వెనుక ఒకటి వెళ్తుండగా వెనుక ఉన్న టిప్పర్ ముందు ఉన్న టిప్పర్‌ను బలంగా ఢీకొనడంతో వెనుకున్న టిప్పర్ ప్రమాధానికి గురై ముందుభాగం ధ్వంసమైనట్లు సమాచారం. చెరువు మట్టిని ఇటుక బట్టీల వారు తరలిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. చెరువు మట్టి తొలకాలకు అసలు అనుమతి ఉందా, వాహనం ఎక్కడి నుండి వచ్చింది, వాహన యజమాని ఎవరు, ప్రమాధ సమయంలో డ్రైవర్‌కు గాయాలైయ్యాయా అనే విషయాలు తెలియాల్సి ఉంది.



–దీనిపై ఎస్సైని వివరణ కోరగా కోటగడ్డ చెరువు సమీపంలో మినీ టిప్పర్ ప్రమాధానికి గురైన విషయం వాస్తవమే ఎవరికి గాయాలు కాలేదని దానికి సంబందించి ఎవరి నుండి పిర్యాదు అందలేదని తెలిపారు.

–తహశీల్దారు బి.విజయను వివరణ కోరగా బయ్యారం చెరువు మట్టి తొలకాలపై ఎవ్వరికి అనుమతులు ఇవ్వలేదని, అక్రమంగా మట్టి తొలకాలు నిర్వహిస్తే అట్టి వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# హోలి వేడుకల్లో చిన్నారుల కోలాహలం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి14,ప్రభాతవార్త:*

హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా హోలి సంబరాలు జరుపుకున్నారు. హోలి పర్వదినం సందర్భంగా స్థానిక బచ్‌పన్ స్కూల్లో హోలి సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్నా రులు వివిధ రంగులను తమ తమ స్నేహితులకు ఒకరిపై ఒకరు చల్లుకొని హోలి వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు. ఈ మేరకు పిల్లల తల్లిదండ్రులతో పాటు, ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు.



# కురవిలో ఘనంగా హోలి సంబరాలు

*కురవి,మార్చి14,ప్రభాతవార్త:*



హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని కురవి మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు హోలి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని స్థానిక గుడిసెంటర్ వద్ద ప్రజలు చిన్నాపెద్ద తారతమ్యం లేకు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలి శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# హోలీ వేడుకలు

ఇల్లందు, అర్బన్ మార్చి 14, ప్రభాత వార్త :



హోలీ పండుగ వేడుకలను శుక్రవారం ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆయన సతీమణి కోరం లక్ష్మికి ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సిఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, ఎస్ఐలు, పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, శివరాత్రి ఎల్లయ్య, చిట్టిబాబు, పొద్దుటూరి నాగేశ్వరరావు, నరసింహారావు, ధనుంజయ్ లు కలిసి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా కొత్తగూడెం ఎస్పి కార్యాలయం ఎస్పి రోహిత్ రాజ్ కు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సిఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, ఎస్ఐలు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు రంగులు జల్లుకొని హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.



# శ్రీ రాధాకృష్ణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

ఇల్లందు, అర్బన్ మార్చి 14, ప్రభాతవార్త :



మండలంలోని కొమ్మగూడెం పంచాయతీ నాయకులగూడెం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ రాధాకృష్ణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, తాటి యశోద, నాయకులు కాకటి భార్గవ్, డి. శివ, పాయం నవీన్, తాటి రాంబాబు, నాగార్జున, మూతి కృష్ణ, లక్ష్మయ్య, చీమల వెంకన్న, గ్రామ పెద్దలు పాయం రామచంద్రం, చాపల పద్మ, ప్రజలు పాల్గొన్నారు.



## జానపద కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా

**- పేట డివిజన్ అధ్యక్షునిగా ఎండి మూర్తుజా ఎన్నిక**

అశ్వారావుపేట అర్బన్, మార్చి 14 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా, అశ్వారావుపేట డివిజన్ అధ్యక్షుడిగా ఎండి మూర్తుజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో జిల్లా, డివిజన్ కమిటీ ఎన్నిక జరగ్గా అశ్వారావుపేటకు చెందిన సీనియర్ కళాకారుడు మూర్తుజాను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘ బాధ్యులు, తోటి కళాకారులంతా కలిసి శాలువా కప్పి మూర్తుజాను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

## ఘనంగా సమ్మక్క-సారక్క జాతర



దమ్మపేట, మార్చి 14 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చలమప్పగూడెం గ్రామంలో శుక్రవారం సమ్మక్క-సారక్క దేవాలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా జాతర వేడుక ఘనంగా జరుగుతుంది. గ్రామానికి చెందిన బండారు బుజ్జి-భద్రమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఆలయంలో సమ్మక్క, సారక్క దేవతలకు నైవేద్యాలు సమర్పించి, నిప్పులు గుండాలు తొక్కి భక్తిని చాటుకున్నారు. ఐదు రోజుల పాటు ఈ జాతర జరుగుతుందని భక్తులు సందర్శించి చివరి రోజు జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని బండారు బుజ్జి-భద్రమ్మ దంపతులు కోరారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మువ్వా, జారెలు

దమ్మపేట, మార్చి 14 ప్రభాతవార్త:



తెలంగాణ ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు శుక్రవారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాచారం గ్రామంలో శ్రీ జగదాంబ సమేత జయలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో, మొద్దులగూడెంలో శ్రీశ్రీశ్రీ ఏకుల పోతమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఇరువురు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆసన్నగూడెంలో బేతిని బ్రహ్మాజీ కుమారుడి వివాహం ఇటీవల జరిగిన నేపథ్యంలో నూతన దంపతులు అయిన పవన్ కుమార్- నాగవతి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ముష్టిబండలో కాకర్ల గంగాధర్ కుమార్తె హంపి వివాహ వేడుకకు హాజరైన నూతన వధువును ఆశీర్వదించారు. మండల కేంద్రం దమ్మపేటలో కాంగ్రెస్ యువజన నాయకులు రొయ్యలకుమార్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గురవాయిగూడెంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

దమ్మపేట, మార్చి 14 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గురవాయిగూడెం గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ముఖ్యనాయకులు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వాసం రాణి, మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, దిశకమిటీ సభ్యురాలు ఏసుమణి, చిన్నంశెట్టి యుగంధర్, ముళ్ళపూడి రాజేష్, పోతురాజు, సోయం రామారావు, కామేశ్వరావు, జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట అర్బన్, మార్చి 14 ప్రభాతవార్త:




స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రం అశ్వారావుపేటలో పోలీస్ స్టేషన్ వద్ద ఐక్యత ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎమ్మెల్యే జారె ప్రారంభించి క్లబ్ సభ్యులను అభినందించారు. అనంతరం అశ్వారావుపేట పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ రేమళ్ళ కేదర్‌నాద్ తండ్రి రేమళ్ళ వెంకటరావు అనారోగ్యంతో మరణించగా ఆయన ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే జారె వెంకటరావు పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికుల డిమాండ్‌లు పరిష్కరించాలి

దమ్మపేట, మార్చి 14 ప్రభాతవార్త:

మధ్యాహ్నభోజన కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలపల్లి సిఐటియు కార్యాలయంలో చాపా కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్నభోజన కార్మికులకు ఇచ్చిన హామీని పూర్తిగా మర్చిపోయిందన్నారు. పెరుగుతున్న ధరలతో అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు తెచ్చి వంటచేసి పిల్లలకు పెడుతున్నప్పటికి సకాలంలో బిల్లులు విడుదల కాక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు ఎన్నికల హామీ ప్రకారం రూ.10వేల వేతనం పెంచాలని, ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, పెండింగ్ వేతనాలు, బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీగా కార్యక్రమాలు చేస్తామని ఇందులో భాగంగా ఆదివారం ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శ్రీను, జయమ్మ, నాగమణి, శ్రీదేవి, సీత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**- స్థానిక సంస్థలకు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**-మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

అశ్వారావుపేట రూరల్, మార్చి 14 ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పర్యటించిన మెచ్చా మండలంలోని మామిళ్ళవారిగూడెంలో కనకం కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి మోహన్‌రావు నివాసంలో స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అతి తక్కువ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత వచ్చిందని అన్నారు. అధికారంలోకి రావాలనే ఆశతో అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి వదిలేశారని అన్నారు. ఏక్షణం ఎవరి సీటు పోతుందో అనే భయంతో పరిపాలన గాలికి వదిలేసి దుచుకొని దాచుకునే పనిలో ఉన్నారని ఆరోపించారు. ప్రజల్లో వ్యతిరేకత ఉన్నందున స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి సైతం వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకతప్పదని ఆ సమయంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలవద్దకు వెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జుజ్జూరి వెంకన్న, మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, తాండ్ర యుగంధర , కూరపాటి నరేష్, మిండ శ్రీనివాస్, కోర్స ప్రతాప్, పొట్టా రాము, వనం బాబూరావు, యాసం శ్రీను, తాటి వెంకప్ప, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేటలో హోలీ వేడుకలు

అశ్వారావుపేట రూరల్, మార్చి 14 ప్రభాతవార్త



అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శుక్రవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు చిన్న, పెద్ద తేడా లేకుండా వివిధ రకాల రంగులను ఒకరినొకరు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. యువతీ యువకులు, చిన్నారులు, తదితరులు మండల కేంద్రం అశ్వారావుపేటలో వ్యవసాయ కళాశాలలో, పలు వసతి గృహాలతో పాటు మండలంలోని పేరాయిగూడెం, నారంవారిగూడెం, అచ్యుతాపురం, గుర్రాలచెర్వు, ఊట్లపల్లి, వినాయకపురం, నారాయణపురం, కొత్తూరు, అనంతారం తదితర గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా పలు వీధుల్లో రంగులతో యువత, చిన్నారులు సందడి చేశారు.

# పెరిగిన ఉష్ణోగ్రతలు అల్లాడుతున్న ప్రజలు

**- రోజుకు రెండు డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుదల**

**- గ్రామాల్లో తలెత్తుతున్న నీటి సమస్యలు**

కారేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త :



సింగరేణి మండలంలోని అనేక గ్రామపంచాయతీలలో మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు శుక్రవారం 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైనట్లుగా తెలుస్తుంది. ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు ఉక్క పోత వేధిస్తుండడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎండ తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు ఇప్పటికే హెచ్చరిస్తున్నారు. గడిచిన రెండు రోజుల నుంచి రెండు నుంచి మూడు డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రెండు మూడు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇకపోతే గ్రామాల్లో రోజు రోజుకి నీటి సమస్య అధికమవుతుంది.. దీంతోకారేపల్లి ప్రధాన వీధులు నిర్మానుష్యంగా మారాయి. ఉదయం నుండే భానుడి ప్రతాపం



చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు వగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలపైన నమోదు కావటంతో ప్రజలు ఇండ్లు దాటి బయటకు రాలేకపోయారు. ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే శీతలపానియాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధిక కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ప్యాన్లు, కూలర్లు, ఏసిల వినియోగం విపరీతంగా పెరిగింది. తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతోనానా ఇబ్బందులు వడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూదాహం వేయకపోయిన తరుచుగా నీటిని త్రాగడంతోపాటుఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్యాస్ కలిపిన నీటిని తీసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు నిమ్మరసము కొబ్బరినీరు తాగాలన్నారు. అదేవిధంగారోజు తాగే నీటికన్నా అదనంగా రెండు లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు చిన్నారులు 65 ఏళ్ల పై బడినవృద్ధులు ఆరోగ్యవిషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు ఉదయం 11 నుండి. సాయంత్రం 4 గంటల వరకు బయట ప్రయాణాలు చేయవద్దని మనిషి శరీరం 37 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు భరిస్తుందని ఆపై అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలుపుతున్నారు.

# జాస్తిపల్లిలో కోలాహలంగా హోలీ సంబురాలు

కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో హోలీ వేడుకలు శుక్రవారం కోలాహలంగా ఆనందోత్సవం తో జరుపుకున్నారు.రాయల వీరన్న సేవ ట్రస్ట్ అధ్యక్షులు రాయల వీరన్న, ఐ ఎన్ టి సి ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల రాంబాబు,మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, మాజీ డిసిసి కార్యదర్శి దేవుండ్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో రంగుల పండుగ హోలీ సంబరాలను జరుపుకున్నారు . ఈ వేడుకల్లో డి.జానయ్య, డి. వెంకన్న, బాధ్యులు ఆర్. రామయ్య, మాజీ సర్పంచ్ డి. వెంకయ్య నాయక్, మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వై. బసవయ్య, ఎమ్మార్పీఎస్ బాధ్యులు ఎన్.వెంకన్న ముక్కాలం,జయరాజు, ఎర్రబోయిన అచ్యుతరావు, అయోధ్య,మాజీ వైస్ సర్పంచ్ చల్లా శ్రీరాములు,మాజీ వార్డ్ మెంబర్ కోంద్రు ప్రసాద్ తదితరులు పాల్గొని హోలీ సంబరాలను హింసపై అహింస సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకోవడం జరిగింది.

# హోలీ సంబరాలలో టిఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్

కామేపల్లి, మార్చి 14 ప్రభాత వార్త:



కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో హోలీ పండుగ ను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులతో కలిసి టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ రంగుల పండుగ హోలీ సంబరాలలో పాల్గొన్నారు.ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ఈ సందర్భంగా కోరారు.ఈ సంబరాలలో గ్రామ పెద్దలు బానోత్ శంకర్ నాయక్, బానోత్ బాబు, బానోత్ చిన్న, బానోత్ కాళు, బాలు, హనుమ, కిషన్, సునీల్, వీరు, సుధాకర్, లెనిన్ కుమార్, రవీందర్, కళ్యాణ్,దేవేందర్, సోమని, పార్వతి, లక్ష్మి, శాంతి, రంగి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**- మండల వైద్యాధికారులు డాక్టర్ చందన, డాక్టర్ శిరీష పిలుపు**

కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:



ఎండాకాలంలో ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన రక్షణ చర్యలు తీసుకుంటూ జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారులు డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ శిరీష పిలుపునిచ్చారు. శుక్రవారం కామేపల్లి పీ హెచ్ సి లో వడదెబ్బ జాగ్రత్తలపై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎండాకాలం లో సరిపడా నీరు తాగాలని, సూర్య రశ్మి నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి పనులు ఉన్నా మధ్యాహ్నం 12 గంటల లోపు ఇంటికి చేరుకోవాలని సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంట్లోనే ఉండాలని కోరారు. ఎలాంటి పనులు ఉన్న ఎండలో చేయవద్దని పిల్లలు, యువకులు మిట్ట మధ్యాహ్నం ఆటలు ఆడొద్దని సూచించారు. ఎవరికైనా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని లేదంటే 108కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వర రావు, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ దీక్షలకు తరలిరండి

**- చిప్పలపల్లి శ్రీనివాసరావు పిలుపు**

కామేపల్లి, మార్చి 14 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర లో భీమ్ దీక్ష విజయవంతం కోరుతూ శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 14 వరకు నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద నిర్వహించనున్న భీమ్ దీక్ష ను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రారంభిస్తారని చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపి సత్యనారాయణ,ఆడేపు బిక్షపతి,ఉప్పరి కృష్ణరావు, ఉప్పరి సూర్యనారాయణ, వంగూరి గోపాలరావు,ఏర్పుల కొండలరావు,ఉప్పరి కళ్యాణి, గోపి సుజాత,వేరుపుల కమలమ్మ,చెరుకుపల్లి నాగయ్య,పొంగూరు నాగులు, బంక గురవమ్మ,మందు తిరపయ్య తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# కళ్యాణ మహోత్సవానికి అంకురార్పణ చేసిన పూజారులు

**- భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

కారేపల్లి, మార్చి14 ప్రభాతవార్త :



తమ ఇష్టదైవం ఎల్లప్పుడూ తమకు అండగా నిలుస్తూ కోరిన కోరికలు తీర్చి భక్తుల కొంగు బంగారం గా పూజలు అందుకుంటున్న వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవస్థానం కళ్యాణ మహోత్సవానికి శుక్రవారం ఆలయ ధర్మకర్త మూతి వీరభద్ర, పూజారి ముద్దోజు అశోక్ చారి ఆధ్వర్యంలో అంకురార్పణ చేశారు. ఉదయం గణపతి పూజ, కలశ స్థాపన, అఖండ దీపం, రాత్రి 7 గంటలకు వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ వేలాది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ క్రతువు నిర్వహించే అర్చకులు జరిగే ఘట్టాన్ని వివరిస్తూ కళ్యాణాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. జన్మకో శివరాత్రి అనుచందాన ఎవరైతే ఈ యొక్క శివరాత్రి నాడు వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల అభిషేక, అర్చన, జాగరణాది, భక్తి విధులతో కొలుస్తారో అటువంటి భక్తుల మహాదేవుని అనుగ్రహం కలిగి ఉంటుందని ధర్మకర్త వీరభద్రం పేర్కొన్నారు. 15వ తేదీ శనివారం సాయంత్రం రథసేవ, 16వ తేదీ ఉదయం మహిళల చేత కుంకుమ పూజ, సాయంత్రం బోనాలు, రాత్రి అగ్నిగుండ కార్యక్రమం నిర్వహణ ఉంటుందన్నారు. కళ్యాణ మహోత్సవ మహా పర్వదినం నాడు మహాదేవుని పంచామృతాభిషేకం జరిపించి భగవత్ కైంకర్యములలో పాల్గొని శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం తిలకించి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

# సింగరేణి మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

కారేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:

సింగరేణి మండలంలో హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.యువకులు కేరింతలు కొడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేసారు. మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీరంపై రంగుల పూయటమే కాదు తలపై కోడిగుడ్లు పగులకొట్టి రంగులు చల్లుకుంటూ సందడి చేసారు గ్రామాల్లో హోలీ ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ హోలీని జరుపుకుంటే చిన్నపిల్లలు రంగునీరు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. చిన్న పెద్ద యువతి యువకులుఅధికారులు,ఉద్యోగులుఅనే తేడాలేకుండా అందరూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు.గ్రామాల్లోని ఆయా వీధుల్లో బ్యాండు మేళాలతో నృత్యాలు చేసుకుంటూ హోలీపండుగను నిర్వహించారు నిర్వహించారు. మహిళలు గ్రామ వీధులు,కాలనీలలో తిరుగుతూ రంగులు పోసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.విద్యా సంస్థల వసతి గృహాలలో విద్యార్థులు రంగులు పూసుకొని హోలీ వేడుకలు ఆడారు.అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా హోలీవేడుకలను ఘనంగా జరుపుకు న్నారు.



# ఘనంగా హోళీ వేడుకలు



**మధిరరూరల్, మార్చి 14, ప్రభాతవార్త:**
మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ కలిసి రంగులు చల్లుకొని కేరింతలు కొడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. మధిరలోని చెరుకుమల్లి వారి వీధిలో కర్లపూడి వాసు ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ముందు జరిగిన హోళీ వేడుకల్లో మహిళలు పాల్గొన్నారు. అలాగే మధిరలోని బంజారాకాలనీలో 19వ వార్డు మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి ఆధ్వర్యంలో హోళీ వేడుకలు నిర్వహించారు.



## గ్రూప్ 2 సాధించిన గోపాలరావును అభినందించిన బీపీ నాయక్

**- జాతీయస్థాయిలో అత్యున్నత ఉద్యోగాలు సాధించే సత్తా మన గ్రామీణ యువతకు ఉంది: బీపీ నాయక్**

**- నిర్దేశమైన లక్ష్యం, సరైన ఏకాగ్రత పట్టు వీడని ప్రయత్నంతో ఏదైనా సాధ్యమే..**

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలం జానకిపురం నుండి గ్రూప్ 2 ఫలితాల్లో 652 ర్యాంకు సాధించి అత్యున్నత ఉద్యోగాన్ని సాధించిన కోట గోపాల్ రావు ను శుక్రవారం శాలువతో సత్కరించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువనేత బిపి నాయక్. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీపీ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి అత్యంత ప్రతిభ చూపిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీ పరీక్షలలో సత్తా చాటడం నిజంగా శుభ పరిణామం అని, గోపాలరావు చేసిన కృషి అభినందనీయమని గ్రూప్ 1 కూడా సాధించాలని అభిలాషించారు. ఈ సందర్భంగా గోపాలరావు తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి సన్మానించారు. సరైన ఏకాగ్రత, పట్టుదలతో కూడిన ప్రయత్నం , నిర్దేశమైన లక్ష్యం ఉంటే ఏదైనా సాధ్యమేనని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో అనమర్ది వెంకటేశ్వరరావు, తన్నీరు నరసింహారావు, గోగుల వెంకటేశ్వర్లు, గంగుల పాపారావు, బీరెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ

**- సత్తుపల్లి,విశ్వశాంతిలో ఘనంగా హోలీ వేడుకలు**

**సత్తుపల్లి మార్చి 14 ప్రభాతవార్త :**



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ. హోలీ అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. ఈ పండగ సందర్భంగా ఒకరి ముఖానికి ఒకరు రంగులు పూసుకుని శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని పోలీసులు జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఘనంగా రంగుల పండుగను జరుపుకున్నారు. విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులు హోలీ సందడి చేశారు. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ స్నేహితులతో కలిసి ఉత్సాహంగా రంగులతో ఆడుకున్నారు. రంగులు చల్లుకోవడం ద్వారా ఐక్యత, సోదర భావం చాటుకున్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ ప్రజలను ఏకం చూస్తుందన్నారు. హోలీ పండుగ విశిష్టతను వివరించారు. హిరణ్య కశ్యపు అనే రాక్షస రాజు బ్రహ్మ దేవుని వరం చేత దృష్ట అహంకారిగా మారి తన కుమారుడు ప్రహ్లాదుడుతో సహా ప్రజలను హింసించిన తీరును వివరించారు.



## ధనియాకుల వీరయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**- గుగులోత్ సక్కుబాయి, అంబడిపూడి వెంకటేశ్వర్లు కుటుంబాలకు పరామర్శ**

**కామేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరా వు తండ్రి వీరయ్య మృతి చెందగా శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇల్లందుమాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు సక్కుబాయి కుటుంబాన్ని పరామర్శించి ఇటీవల మృతి చెందిన ఆమె భర్త టాక్రియ చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని, వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం ఇటీవల మృతి చెందిన అంబడిపూడి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని కూడా పరామర్శించి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి మనోధైర్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ చౌదరి, ఎస్.కె ఫతేమహమ్మద్,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్ల వేణు, మండల మహిళా అధ్యక్షురాలు దారావత్ అనురాధ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, నాయకులు బానోతు నరసింహ నాయక్, దేవుండ్ల రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు దిండిగల్ శబరి నాథ్, తోటకూరి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఆలయానికి లక్ష॥ వేలు విరాళం ఇచ్చిన శివ టెంట్ హౌస్

**సత్తుపల్లి మార్చ్ 14 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి7వ వీధిలో నూతనంగా నిర్మించి ప్రతిష్ఠ మహోత్సవం చేసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పట్టణానికి చెందిన శివ టెంట్ హౌస్ యజమాని సాధు వసంత్ భార్య సునీత కుటుంబ సభ్యులు దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేసి దేవాలయ కమిటీ బాధ్యులకు రూ 1,11, 116 రూపాయలు విరాళంగా అంద చేయడం జరిగింది. మంచి మనసుతో దేవాలయానికి ఆర్థిక సహాయం చేయటానికిముందుకు వచ్చిన దాతలను వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని దేవాలయం నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ, ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్, దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, లు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రంతో శుక్రవారం ఘనంగా సన్మానించడం జరిగింది.

## 18,19, తేదీల్లో బ్రహ్మోత్సవాలు...

**- ముస్తాబవుతున్న అభయాంజనేయ స్వామి ఆలయం**

**- హాజరుకానున్న ప్రముఖులు...**

**వేంసూర్,మార్చి 14,ప్రభాతవార్త:**



వేంసూర్ మండలం లక్ష్మీనారాయణ పురములో ఏం చేసియున్న శ్రీ సత్య అభయ ఆంజనేయస్వామి దేవస్థానం 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు 18 19 తేదీల్లో నిర్వహించడానికి ఆలయ వ్యవస్థాపకు లైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు టి భాస్కర శర్మ, టి కృష్ణమూర్తి శర్మలు ప్రత్యేక ఏర్పాట్లుచేస్తున్నారు. మంగళ బుధ వారాలు రెండు రోజులు పాటు స్వామి వారి సన్నిధిలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు శ్రీ సత్య అభయఆంజనేయ స్వామి ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు.ఉత్సవాల సందర్భంగా తొలిరోజు మంగళవారం స్వామివారికి సుప్రభాత సేవ,అభిషేకం, మంగళ వాయిద్యాలతో మంగళ తోరణాలు,విగ్నేశ్వర పూజ,మండపారాధన, రాత్రి ఎనిమిది గంటలకు వల్లి దేవా సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణము అనంతరం తీర్థప్రసాదాలు ఆలయ బాధ్యులు ఏర్పాటు చేశారు. రెండవ రోజు బుధవారం ఉదయం సుప్రభాత సేవ, స్వామివారికి అభిషేకం సహస్రనామార్చన 9 గంటలకు పూర్ణాహుతి ఉదయం 9:30 గంటలకు లక్ష్మినారాయణపురం గ్రామం భక్త బృందం సే హనుమాన్ చాలీసా పారాయణం పదిన్నర గంటలకు హనుమత్ కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరుపుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు భాస్కర శర్మ రాధాకృష్ణ మూర్తి శర్మ లుతెలిపారు. అనంతరం భక్తులకు మహా అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని తిలకించటానికి స్వామివారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులకు, ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు భాస్కర శర్మ రాధాకృష్ణమూర్తి శర్మ లు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఇరిగేషన్ నిర్వాకంపై కమీషన్‌కి ఫిర్యాదు

**-రిటైర్డ్ ఐఎఎస్‌ల నేతృత్వంలో రూపకల్పన-పెదవాగు పునరుద్ధరణ పచ్చి మోసమంటున్న రైతులు**

**- రూ.కోటిన్నర మరమ్మతు బిల్లులు కైంకర్యం- ఆంధ్రాని ఒప్పించలేకపోతున్న యంత్రాంగం**

**- చేతులెత్తేసిన కూటమి సర్కార్- పోలవరం ముంపు అంటూ సాంకేతిక సాకులు**

**- రింగ్‌బండ్ డిజైన్ ఓ గారడీ -వెంగళరాయసాగర్ సంగతేంది**

**- ఎన్‌సిఎస్‌టి సందర్శనతో ఇంజనీర్ల ఉరుకులు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

జాతీయ గిరిజన కమీషన్ వారి పెదవాగు ప్రాజెక్ట్ సందర్శనకు కౌంట్‌డౌన్ మొదలుకావడంతో నీటిపారుదల విభాగం వెన్నులో వణకు మొదలైంది. గడచిన ఏడాది జూలై 18న వరదల్లో డ్యాం ధ్వంసమైన విషయం తెలిసిందే. ప్రకృతి విపత్తుని మానవమాత్రులు అడ్డుకోలేరు. అవి వేరే విషయం. కానీ వేలాది కుటుంబాలకు అన్నంపెట్టే ఈ పాడికుండ నామరూపాల్లేకుండా గంగపాలైపోవడానికి ఇరిగేషన్ వారి పాపాలే మూలకారణాలనేది నిర్వివాదాంశం. అందుకు పక్కా ఆధారాలున్నాయి. కొట్టుకుపోవడానికి నాలుగైదేళ్ళకు ముందునుంచే మైంటెనెన్స్ కోసం స్థానిక యంత్రాంగం ప్రభుత్వాలకు నివేదికలు పంపుతున్నా.,ఏఒక్కరూ పట్టించుకోలేదు. నయాపైసా నిధులివ్వలేదు. ఈ దుర్ఘటనకు కేవలం ఏడాది ముందు మాత్రం నిర్వహణ అంటూ రూ.కోటిన్నర ఖర్చుచేసినట్లు నాటకాలాడి, అందరూ కలిసి భోంచేశారు. ఉప్పెననాటి కాళరాత్రిన ఒక గేటు తెరుచుకోలేదు. మరి ఇంతడబ్బు తగలేసి ఏం ప్రయోజనం. పెనువిధ్వంసానికి ఇదే ప్రధాన కారణమని ఆ తర్వాత చెప్పుకొచ్చారు కూడా. ఇలాంటి లోపాలెన్నింటినో ఓ జాబితాలా తయారుచేసి గిరిజన రైతాంగమంతా సంఘటితంగా కమీషన్‌కి నివేదించేందుకు రాజధాని స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు రిటైర్డ్ ఐఎఎస్‌ల నేతృత్వంలో ముసాయిదా సిద్ధమవుతున్నట్లు సమాచారం. దీంతో నీటిపారుదల చేతగాని తనం ఇప్పుడు రాష్ట్రపతి భవన్ స్థాయిలో తెలిసిపోతుందన్నమాట.

## విధ్వంసానికి ముందు చరిత్ర

ఏభై ఏళ్ళ వయస్సు పైబడ్డ ఈ అమూల్యకట్టడానికి మైంటెనెన్స్ అనివార్యమని, 1100 ఎకరాల లోతట్టు ఆక్రమణలను తొలగించి, పూడిక తీయాలని స్థానిక ఇంజనీర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపుతూనే ఉన్నారు. అందుకోసం ఎంత ఖర్చవుతుందో కూడా లెక్కలేసి మరీ చూపించారు. అది ఏ ప్రభుత్వమైనా కిమ్మనలేదు. పైగా ప్రాజెక్ట్‌మీద పనిచేసేందుకు చాలినంతమంది సిబ్బందీ కరవయ్యారు. లస్కర్లు, జనరేటర్ ఆపరేటర్లు, ఎలక్ట్రీష్యన్లు, ఎవర్నీ నియమించలేదు. లింగులింగు మంటూ ఓ డిఈఈ, ఆయనకు తోడుగా ఓ ఎఇ. ఇదీ ఇరిగేషన్ విభాగం తీరుతెన్నులు. ఇంకో దౌర్భాగ్యమేంటో తెలుసునా ? 2014 లో రాష్ట్ర విడిపోక ముందర ఈ ప్రాజెక్ట్ ఇటు తెలంగాణాతో పాటు ఈరోజున ఆంధ్రాలో కలిసిన కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో కూడా విస్తరించి ఉ ం ట ు ం ది . అశ్వారావుపేట-కుక్కునూరు-వేలేరుపాడు మండలాలు ఖమ్మం జిల్లాలో ఉండగా, ఇప్పుడు పరిస్థితి తారుమారైంది.

85 శాతం సాగు విస్తీర్ణం ఆంధ్రాలోకి మారిపోయింది. దీంతో రాష్ట్రవిభజన తర్వాత డ్యాం నిర్వహణకు నిధులు ఏ ప్రభుత్వం ఇవ్వాలనే మీమాంస వచ్చి పడింది. ఇదొక



**2024 జూలై 23 నాటి ఫైల్‌ఫొటో:**

శాపమైకూర్చుంది. కాగా 2023 సంవత్సరంలో రూ.కోటిన్నర మాత్రం నాటి బిఆర్ఎస్ సర్కార్ విడుదల చేసింది. గేట్ల మరమ్మతు చేశామంటూ బిల్లులు డ్రా చేసేశారు. వాటి తాలూకూ జరిగిన డ్రామాలన్నీ ప్రభాతవార్త వద్ద భద్రంగా ఉన్నాయి. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే విధ్వంసానికి ముందర దీన్ని మెంటెనెన్స్ చేయడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం చూపింది. దాని ఫలితంగా ప్రాజెక్ట్ మొత్తానికే ఎసరొచ్చింది. ఈ వివరాలన్నీ ఇందాకే చెప్పినట్లు హైద్రాబాద్ స్థాయిలో సాంకేతిక అంశాలతో నివేదిక తయారవుతున్నది.

## పునర్నిర్మాణానికి అగచాట్లు

జూలై 18 రాత్రి తెల్లారేసరికి పెదవాగుప్రాజెక్ట్ తుడిచిపెట్టుకుపోయింది. ఇక అప్పటినుంచీ మంత్రులు, ఎంల్‌ఎ లు, ఇరిగేషన్ ఇంజనీర్లు వీళ్ళ హడావిడి మొదలు. తిరిగినవాళ్ళు తిరిగినట్లే ఉన్నారు. పరిష్కారమేంటో బోధపడలేదు. తడబడ్డారు. మీటింగులెట్టుకున్నారు.

ఈ క్రమంలోనే 2024 జూలై 23 తేదీ మధ్యాహ్నం 1.44 నిముషాలకు తెలంగాణా ఇరిగేషన్ ఉన్నతస్థాయి విభాగం మందలపల్లి కార్యాలయంలో సమావేశమైంది. డ్యాం సేఫ్టీ అథారిటీ ప్రతినిధి ప్రమీల, సిఈ శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్‌కుమార్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ మీటింగ్ సందర్భంగా ప్రభాతవార్త వీళ్ళని కలిసినప్పుడు ఏం చెప్పారో తెలుసా. 1) ఎపి తన వాటా 85శాతం ఇవ్వకున్నా డ్యాంని పునరుద్ధరిస్తాం. 2) పోలవరం ముంపులో ఎపి భూభాగమంతా కలవలేదు. 3) రిజర్వాయర్ లోపలి భాగంలో అప్రోచ్‌లు కొట్టి వాగునీటిని కాలవల్లోకి మళ్ళిస్తాం. ఇదీ ఈ ప్రతినిధులు చెప్పిన ముఖ్య విషయాలు. కానీ ఇది జరిగి దగ్గర దగ్గర 8 మాసాలు గడిచిన సందర్భంలో ఆ ఇంజనీర్లు వేసినవి కేవలం ఆకాశానికి నిచ్చనలే అని తేలిపోయింది. ఎలానో చర్చిద్దాం.

ఈ ప్రాజెక్ట్‌ని పునరుద్ధరించేందుకు రూ.92కోట్ల అంచనాలతో తెలంగాణా సర్కార్‌కి ప్రస్తుత ప్రతిపాదన. ఆ ఫైళ్ళకు హైద్రాబాద్‌లో చెదలు పడుతున్నాయి. ఎపి వాటా 85 శాతాన్ని రాబట్టడానికి శ్రమిస్తున్నామంటూ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారు. మరి మందలపల్లి సమావేశంలో ఆనాడు అంటే జూలై 23న ఇంజనీర్లు చెప్పిందేంటి, ఇప్పుడు జరుగుతున్నదేంటి. ఆంధ్రప్రదేశ్ తన వాటాని ఇవ్వకపోతే ఇప్పట్లో ప్రాజెక్ట్ పునరుద్ధరణ లేనట్లేనా. మరి వాళ్లతో పనిలేకుండానే కట్టేస్తామన్నారే ? తీరా ఈరోజు మాటమారుస్తున్నారు. ఆ వాటా కోసం రాయబారాలు నడుపుతున్నామని చావుకబురు చల్లగా చెబుతున్నారెందుకు. ఆంధ్రా వారు 85శాతం షేర్ ఇవ్వడానికి సంసిద్ధంగా లేరనే విషయం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వేలేరుపాడు మండలంలోని తమ భూభాగంలో ఉన్న కాలువలను ఈ మధ్య వాళ్ళ డబ్బుల్తో బాగు చేసుకున్నారు. ఈ సందర్భంగా మన రైతులు ఎపి ఇంజనీర్లను ప్రశ్నించారు. హెడ్ వర్కుల పునరుద్ధరణ జరగకుండా మీరు కాలువలు బాగుచేస్తే మాత్రం ఏం ప్రయోజనమని అడిగితే వాళ్ళేమన్నారో తెలుసా. ఎలాగూ ఆనకట్టని తెలంగాణా ప్రభుత్వం దారిలో పెడుతుంది కదా, మాకేంటి ఇబ్బంది అంటూ చాలా తెలివిగా సమాధానమిచ్చారు. ఇది నిజం కూడా. తెలంగాణా భూభాగంలోని హెడ్‌వర్కులకు వాళ్ళు నిధులు ఇవ్వనే ఇవ్వరు. మొత్తాన్నీ మనమే భరించుకోవాలి అంతకుమించి గత్యంతరం లేదు. మందలపల్లి చిలకపలుకుల్లో మరో కీలకాంశం ఏమంటే పోలవరం ముంపులో ఎక్కువ బాగం లేదని మన ఇంజనీర్లు ఆనాడు ఆ ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడారు. కానీ ఈరోజున అదే ఎపి ఇంజనీర్లు చాలా స్పష్టంగా చెబుతున్నారు. మా ఏరియాలోని కాలువలు 80శాతానికి పైగా పోలవరం ముంపులో పోతున్నాయి కాబట్టి మాకు అంత అవసరంలేదని బహిరంగంగానే శెలవిస్తున్నారు. అందువల్ల పెదవాగు పునరుద్ధరణ విషయంలో మన ఇంజనీర్ల పోకడల్లో ఎలాంటి స్పష్టతా లేదు. ఇది వీళ్ళ వైఫల్యం కాక మరేంటి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అంశాలున్నాయి.

## రింగ్ బంబ్ ఓ కనికట్టు

రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిద్యం మాదిరి డ్యాం వరదల్లో తుడిచిపెట్టుకుపోగా.,రింగ్‌బండ్ అంటే తలనొప్పికి అమృతాంజనం రాసినట్లు రూ.3కోట్ల నిధుల్ని గంగలో పోశారు. ఆనకట్ట వద్ద ఎలాగూ నీటిని ఒడిసి పట్టే పరిస్థితి లేదుకాబట్టి, వాగు ఇన్‌ఫ్లోని కుడి ఎడమ కాలువలకు నేరుగా మళ్ళించడమే ఈ రింగ్‌బండ్ ఉద్దేశ్యం. దీనికోసం రూ.3కోట్లు తెచ్చామంటూ గొప్పలు చెప్పుకున్నారు. కానీ ఇది కేవలం కంటితుడుపు మాత్రమేనని రైతాంగం దుమ్మెత్తిపోస్తున్నది. అసలు కాలువలే పటిష్ఠంగా లేనప్పుడు ఇన్‌ఫ్లోని నేరుగా ఆ కాలువల్లోకి మళ్ళించడం తుగ్లక్ నిర్ణయమని ఓ సీనియర్ రాజకీయ నాయకుడు దుమ్మెత్తిపోశారు. పైగా కాస్తో కూస్తో ఈ కాలువలను తమ కష్టంతో బాగుచేసుకుంటే అదేదో తమ ఘనత అంటూ ఇరిగేషన్ చంకలు గుద్దుకుంటున్నదని, రింగ్‌బండ్ ఓ వృధా కార్యక్రమమని ఆయనతో పాటు రైతాంగమంతా ఆగ్రహంతో ఊగిపోతున్నది. ఈవిషయాన్నింటినీ ఈనెల 17న జాతీయ గిరిజన్ కమీషన్ ముందు పెట్టేందుకు సర్వం సిద్ధమైంది.

# రంగం బంజర్‌లో హోలీ వేడుకలు



తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త

మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరధ్ నాయక్ నివాసం వద్ద శుక్రవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగులు పూసుకుని, డిజేతో లంబాడి పాటలతో, గిరిజన సాంప్రదాయాలు ప్రకారం నృత్యాలు చేస్తూ హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరధ్ నాయక్, నాగేశ్వరరావు నాయక్, సైదా నాయక్, పేమియా నాయక్, శంకర్ నాయక్, చిన్నిబాయి, లక్ష్మణ్ నాయక్, శాంతి బాయి, ధోళి బాయి, పార్వతి బాయి, నాగరాజు, స్వప్న బాయి, శిలా బాయి, సింధు బాయి, చిన్న పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిఎస్‌టి చెల్లించని దుకాణాలలో కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

**పాఠశాలలో స్పోర్ట్ కిట్ల కొనుగోలుపై మూడు బృందాలు తనిఖీకి సిద్ధం**

**హెచ్‌ఎం, పిడిల మధ్య బేదాభిప్రాయాలే కారణమా...?**

తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడం కోసం నిధులు మంజూరు చేస్తుండగా కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పీఈటిలు (పిడి) ల మధ్య సమన్వయం లేకపోవడంతో తూ తూ మంత్రంగా క్రీడా వస్తువులు కొనుగోలు చేసి రోడ్డెక్కడంతో కొనుగోలు చేసిన సామాగ్రిని పరిశీలించడం కోసం మూడు బృందాలు సోమవారం నుండి తనిఖీ చేయడం కోసం సిద్ధమైనట్లు తెలిసింది.

ఇటీవల జిల్లాలోని ఓ పాఠశాలలో పిడికి తెలియకుండా ప్రధానోపాధ్యాయులు స్పోర్ట్ కోటాలో మంజూరు అయిన నిధులను డ్రా చేసి, కొన్ని పాత ఆట వస్తువులు, మరి కొన్ని నాసిరకమైన ఆట వస్తువులు కొనుగోలు చేయడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడం, ఫిజికల్ డైరెక్టర్లు ఈ విషయాన్ని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడంతో ఆమె జిల్లా కలెక్టర్‌కు ఈ విషయం వివరించగా ఆయన తీవ్రంగా పరగణించి స్పోర్ట్స్ కోటాలో మంజూరైన నిధులతో కొనుగోలు చేస్తున్న స్పోర్ట్స్ కిట్లు జిఎస్‌టి చెల్లించే దుకాణాల నుంచే కొనుగోలు చేస్తున్నారా.. ఆ కిట్లు పిల్లలకు ఉపయోగపడేలా నాణ్యతతో ఉన్నాయో లేవో పరిశీలించి ఓ చెక్ లీస్ట్ రూపొందించి తమకు పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో హెచ్‌ఎంలు రెండు రోజుల నుండి ఖమ్మం బాట పట్టారు. ప్రాథమిక పాఠశాలలకు రూ. ఐదు వేలు, యూపిఎస్‌లకు రూ. పది వేలు, ఉన్నత పాఠశాలలకు రూ. 25 వేలు వారి ఖాతాల్లో జమ చేస్తుండగా గత సంవత్సరం వరకు మార్చి 31 వరకు ఖర్చు చేసి యూసిలు అందజేయాల్సి ఉండగా గతంలో లాగే కొందరు ఉపాధ్యాయులు గుట్టు చప్పుడు కాకుండా డ్రా చేసే పద్ధతికి బ్రేక్ పడినట్లయింది.

మండల జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పండిందని కొందరు ఉపాధ్యాయుల వాపోతున్నారు. జిఎస్‌టి చెల్లించని దుకాణాల్లో స్పోర్ట్స్‌కిట్స్ కొనుగోలు చేసి బిల్లులు పెట్టే ఉపాధ్యాయులపై కఠిన చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదనపు కలెక్టర్‌ను ఆదేశించినట్లు ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగుతుండగా, ఉపాధ్యాయులు సమర్పించే బిల్లులు, కొనుగోలు చేసిన కిట్ల నాణ్యత ఏ విధంగా ఉంటాయో వేచి చూడాల్సి ఉంది.